అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
సోమవారం జూలై 29,2024
హైదరాబాద్

## నల్లపోచమ్మ బోనాలలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
శ్రీ మాతానల్ల పోచమ్మ అమ్మవారి బోనాల సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం కాగజ్ నగర్ పట్టణంలోని ఈఎస్ఐ వాటర్ ట్యాంక్ వద్ద కొలువుదీరిన శ్రీ మాతా నల్ల పోచమ్మ అమ్మవారి బోనాలసందర్భంగా సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీఇంచార్జి రావి శ్రీనివాస్, మాజీ జెడ్పీ ఛైర్మన్ కోనేరు కృష్ణారావు, కాన్సిలర్లు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మేళతాళలతో మహిళలు బోనాలు సమర్పించారు.

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన చింతకింది సురేష్



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:
సోషల్ మీడియాలో చురుగ్గా ఉంటూ..కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల వైఫల్యాలను ఎండగడుతూ..భారతీయ జనతా పార్టీ పటిష్టతకు నిరంతరం శ్రమిస్తున్న బిజెపి జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల సోషల్ మీడియా కన్వీనర్ చింతకింది సురేష్ ఆదివారం కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి..బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో యాక్టివ్ గా పని చేస్తున్న చింతకింది సురేష్ ను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అభినందించారు. భారతదేశ ప్రతిష్టను ప్రపంచం నలుమూలల ఇనుమడింప చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ ఆశయాలను సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేస్తున్న యువకుడు చింతకింది సురేష్..భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## కాగజ్నగర్ లో రూ. 2.25 లక్షల అందజేసిన ఎమ్మెల్యే



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కాగజ్ నగర్ పట్టణంలోని నౌగాం బస్తికి చెందిన అమీనా బీ వైద్య ఖర్చుల నిమిత్తం సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు రూ.2,25 లక్షల ఎల్ఓసీ మంజూరు చేయించారు. ప్రభుత్వం నుంచి మంజూరైన ఎల్ఓసీ బాధితురాలి మనవడు తాజ్ కు ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో సంబంధిత నాయకులు, తదితరులు ఉన్నారు.

## రిజర్వేషన్లు పెంచిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి



అక్షర విజేత, మాక్లూర్ : కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని విస్మరించి బీసీ లకు అన్యాయం చేయాలని చూస్తుందని భాజపా మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ ఆరోపించారు. ఆదివారం మాక్లూర్ లో విలేకరులతో మాట్లాడారు. బిసి డిక్లరేషన్ అమలు పరిచి కులగణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.పాత పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహిస్తే రిజర్వేషన్ల పరంగా బీసీ లు తీవ్రంగా నష్టపోతారని గుర్తుచేశారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన మోసపూరిత హామీలను తప్పించుకునే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని మండిపడ్డారు.

# కార్మిక నాయకుడు బచ్చలకూర స్వామి కి జన్మదిన శుభాకాంక్షలు



అక్షర విజేత చిన్నంబావి
చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయి పల్లి గ్రామంలో జన్మించిన కార్మిక నాయకుడు బచ్చలకూర స్వామి గారి జన్మదిన వేడుకలను స్వగ్రామంలోని తన ఇంటి దగ్గర గ్రామ ప్రజల అందరి సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు.దళిత జాతిలో పుట్టిన ఈ ముద్దుబిడ్డ గా ఎన్నో దళిత ఉద్యమ పోరాటాల్లో పాల్గొని తన జాతి అభ్యున్నతి కోసం దళితులను చైతన్యం చేయడం కోసం చూపిన పోరాటపటమను గుర్తించి తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ రవీంద్రభారతిలో ప్రజాయుద్ధనౌక గద్దర్ చేతుల మీదుగా ఏప్రిల్-14-2023 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున దళిత రత్న అవార్డు అందుకున్నారు.ఇప్పుడు రంగారెడ్డి జిల్లాలో కార్మిక నాయకుని గా ఎంతోమంది వలస కార్మికులు వివిధ జిల్లాల నుండి వలస వచ్చి రంగారెడ్డి జిల్లా పరిధి లో ఉంటూ వివిధ రంగాలలో పనిచేస్తు జీవనం సాగిస్తూ ఉన్నారు.వారికీ వారు పనిచేస్తున్న కంపెనీ లలో,భవన నిర్మాణ రంగాలలో,ఆఫీసులలో వారికీ అన్యాయం జరిగింద అని తెలిస్తే తక్షణమే స్పందించి వలస కార్మికులకు న్యాయం జరిగే వరకు సిఐటియు ఆధ్వర్యంలో పోరాటం చేస్తూ వారికీ అండగా ఉంటూ ప్రమాదంలో గాయపడిన,మరణించిన,వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఆధారంగా,మరియు కాంట్రాక్టర్స్ బిల్డర్స్ దగ్గర మాట్లాడి వారిని ఒప్పించి నష్టపోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయ%శీ% అందిస్తూ సీఐటీయూ సంఘ%శీ% అండతో రాష్ట్ర జిల్లా నాయకుల ఆధ్వర్యంలో నిర్మాణరంగంలో పనిచేస్తున్నటువంటి కార్మికులకు బాసటగా నిలిచి అన్నా అంటూ తన సహాయం కోరి వచ్చిన వారికి న్యాయం చేయటం కోసం ఎంతటి వారినైనా ఒప్పించి మెప్పించి ఎన్నో కుటుంబాలకు న్యాయం చేసిన బచ్చలకూర స్వామి గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# త్రాగు నీరు,మరుగుదొడ్డి సౌకర్యం లేని షాబాద్ బస్ స్టాండ్





అక్షర విజేత షాబాద్:
మండల కేంద్రంలోని బస్ స్టాండ్ లో ప్రయాణికులు త్రాగడానికి మంచి నీటి సౌకర్యం కూడా లేదు.పేరుకు మాత్రం మండల కేంద్రం కానీ ఎటువంటి సౌకర్యాలు కానరావు.బస్ స్టాండ్ లో వుండాల్సిన మరుగు దొడ్డి కి గత కొన్ని నెలలుగా తాళం వేసి వుంచడం వల్ల ప్రయాణికులు ఆరు బయట ఎక్కడ పడితే అక్కడ మల,మూత్ర విసర్జన చేస్తున్నారు.మహిళలు ఈ సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు.ఎక్కడికి ప్రతి నిత్యం వచ్చే అధికారికి ఈ విషయం గురించి తెలియదా?తనకేందుకు అని వున్నాడో తెలీదు మరి. బస్ స్టాండ్ శుభ్రం చేసే సిబ్బంది మరుగు దొడ్లు కి తాళం వేసి వుంచడం వల్ల ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.అనేక బస్ స్టాండ్ లో ఉచిత మరుగు దొడ్లు అని ప్రజలు ఉపయోగించుకోవాలని ప్రభుత్వం నిర్మిస్తే ఇక్కడ పని చేసే సిబ్బంది తాళం వేసి వెళ్ళడం వెనుక మర్మం ఏమిటో మరి. మమ్మల్ని అడిగే నాధుడే లేడు అని ధైర్యం మా?ఇక్కడ నాదే పెత్తనం అనే ధీమా నా?అదే విధంగా ప్రయాణికులు త్రాగడానికి కనీసం మంచినీటి సౌకర్యం లేదు.చూడడానికి మాత్రం త్రాగు నీరు అని రాసిన బోర్డు ఒకటి,దానికి పై కప్పు కూడా లేదు,వర్షం నీరు అందులోనే పడుతుంది,గాలికి దుమ్ము, ధూళి మొత్తం అందులోకి వెళుతుంది.సామాన్యంగా అందులో నీరు వుండదు,వున్న అది వివిధ అవసరాలకు వాడాలి తప్ప త్రాగితే అనారోగ్యం పాలవుతారు.మరి ఇప్పటికైనా అదికారులు స్పందించి తగిన సౌకర్యాలు కల్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఏ)జిల్లా కమిటీ నియామకం

## నియామక పత్రాలు అందజేసిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగపిండి రమేష్



అక్షర విజేత మందమర్రి
రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా .ఆథవాలే మంచిర్యాల జిల్లా కమిటీని నియమించారు. ఆదివారం పట్టణంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు గుడికందుల తిరుపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగపిండి రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆర్.పి. ఐ ( ఏ )జిల్లా కమిటీ ఇంచార్జ్ గా పులిపాక శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా గరిగె వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా ధర్మపురి శ్రీనివాస్, లక్కాకుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శిగా ఎం.డి యాకూబ్ లను నియమిస్తూ వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా తుంగపిండి రమేష్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో ఆర్.పి.ఐ (ఆథవాలే ) పార్టీ బలోపేతానికి నూతన కమిటీ కృషి చేయాలని వారికి సూచించారు. ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని వారిని కోరారు. కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను బడుగు బలహీన వర్గాలకందేలా కృషి చేయాలన్నారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమకు పార్టీలో పనిచేసేందుకు అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షుడు పసుల రవికి ఉపాధ్యక్షుడు తుంగపిండి రమేష్ కు తమ నియామకానికి కృషి చేసిన పార్టీ జిల్లా అధ్యక్షుడు గుడికందుల తిరుపతి కి కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా గంగమ్మ బోనాల పండగ యాదవ బంధువుల సంప్రదాయ పండుగ



అక్షర విజేత ఖమ్మం టౌన్ :-
ఖమ్మం 3 టౌన్ ప్రాంతంలో యాదవులు తొట్టి వెంకన్న ,కన్నయ్య మరియు యాదవ బంధువులు అందరు కలిసి సంప్రదాయంగా ప్రతి సంవత్సరం గంగమ్మ బోనాల పండగ నిర్వహించటం జారుతుంది దానిలో భాగంగా ఈ సంవత్సరం కూడా ఏర్పాటు చేసిన బోనాల పండగలో పాల్గొని గంగమ్మ గంపకు కొబ్బరికాయలు కొట్టి జాతరను ప్రారంభించిన కుల పెద్దలు కూరాకుల నాగభూషణం ,పగడాల నాగరాజు ,వీర్ల వరప్రసాద్. ..అనంతరం వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో వున్న యాదవ కుటుంబాలు అందరు వంశ పారపర్యంగా చేస్తున్న ఈ బోనాల పండగ అందరి కుటుంబాలలో అష్ట ఐశ్వర్యలు తులతూగాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని పాడిపంటలు పుష్కలంగా పండాలని అందరు బాగుండాలి అని ఆగంగమ్మను మొక్కుతు చేసుకునే పండగ అని ఎలాంటి తెలంగాణ సాంప్రదాయ పండగలను మన భావితరాలకు అందించాలని కొనియాడారు ,బోనాల పండగ ఈకార్యక్రమం లో యాదవ సంఘ నాయకులు ముదుముంతల గంగరాజు ,కోడి లింగయ్య ,శరబందీ ,బారి మలుసురు,సారిక రాము,అంగిరేకుల సత్యనారాయణ ,స్థానిక %దీ=ా% పార్టీ డివిజన్ అధ్యక్షుడు యర్రా అప్పారావు ,సీనియర్ నాయకులు పత్తిపాక రమేష్ సందర్బంగా మరియు యాదవ బంధుమిత్రులు స్థానికులు పాల్గొన్నారు

## బాలదుర్గమ్మ ఆలయానికి 50,000 విరాళం దేవరపల్లి ఎంపీపీ కేవీకే దుర్గారావు



అక్షర విజేత, గోపాలపురం

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి గ్రామంలో వెలసిన బాలదుర్గమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధికి దేవరపల్లి ఎంపీపీ కుప్పల వెంకట కనకదుర్గారావు, వెంకటలక్ష్మి దంపతులు 50 వేల రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలదుర్గమ్మ ఆలయం అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు

## తూర్పుగోదావరి జిల్లా ఎస్పీని కలిసిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు



అక్షర విజేత గోపాలపురం

తూర్పుగోదావరి జిల్లా రాజమేహేంద్ర వరం నూతన ఎస్పీగా నియమితులైన డి నరసింహ కిశోర్ ని. కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించి అభినందనలు తెలిపారు కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు తో పాటుగా,ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బారాయ చౌదరి , కంఠమణి రామకృష్ణా రావు ,అర్బన్ బ్యాంకు చైర్మన్ మద్దిపట్ల శివరామ కృష్ణ ,టౌన్ ప్రెసిడెంట్ దాయన రామకృష్ణ మాజీ మున్సిపల్ సూరపనేని చిన్ని ,ఎంపిపి కాకర్ల నారాయుడు తదితరులు జిల్లా ఎస్పీని కలిసిన వారిలో ఉన్నారు.

## యూత్ కాంగ్రెస్ జిల్లా నియోజకవర్గ అధ్యక్ష బరిలో యార అజయ్ రెడ్డి



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:

కాంగ్రెస్ పార్టీ యూత్ భూపాలపల్లి జిల్లా నియోజకవర్గ అధ్యక్షపదవికి ఇస్సిపేటకు చెందిన యార అజయ్ రెడ్డి పోటీ చేస్తున్నట్టు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శనివారం అజయ్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో గెలిపించినట్టు ఈసారి కూడా అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ యూత్ నియోజకవర్గ అధ్యక్షుడిగా గెలిపించినట్లయితే అందరికి అందుబాటలో ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అజయ్ అన్నారు. ఆగష్టు 5 నుంచి సెప్టెంబర్ 5 వరకు జరిగే ఎన్నికల్లో పోటీలో ఉన్నట్లు తెలిపారు. ఆన్ లైన్ ద్వారా తనకు ఓటు వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించే విధంగా చూడాలని కోరారు.

## ఊర పండుగలో పోతురాజుల విన్యాసాలు



అక్షర విజేత, నిజామాబాద్ సిటి :

ఊర పండుగ పురస్కరించుకుని ఖిల్లా రోడ్డు నుంచి ప్రారంభమైన అమ్మవారి ఊరేగింపులో పోతురాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఆదివారం ఉదయం నుంచి ప్రారంభమైన అమ్మవారి ఊరేగింపులో ఇందూరు ఊర పండుగను సంబరంగా చేసుకుంది. నాగరమ%శీ%తా అమ్మవారి సేవలలో తరించింది ఇందూరు సర్వసమాజ్ కమిటీ ఆధ్వర్యంలో ప్రజలు ఘనంగా ఊరపండగను జరుపుకున్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారాల ప్రధానోత్సవం



అక్షర విజేత ఖమ్మం టౌన్ :-

ఈరోజు కన్వెన్షన్ హాల్లో జరిగిన ప్రముఖ విద్యాసంస్థల అధినేత స్వర్గీయ సూరపనేని శేషు కుమార్ జ్ఞాపకార్థం పురస్కరించుకొని జరిగిన ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారాల ప్రదానోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు.ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి మువ్వా శ్రీనివాసరావు ,సాదు రమేష్ రెడ్డి , దమ్మలపాటి వెంకటేశ్వర్లు, వీరా రెడ్డి ,తుపాకుల ఎలగొండ స్వామి ,పుచ్చకాయల వీరభద్రం, కమతం రామకృష్ణ, అబ్దుల్ రషీద్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం




అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతురుణమాఫీ ప్రకటించడం వలన రైతులు హర్షం వ్యక్తం చేశారు. రాజకీయాలకు అతీతంగా సన్న, చిన్నకారు రైతులందరికి రుణమాఫీ చేసినందుకు పాత ఇస్సిపేట లో సోనియా గాంధీ రాహుల్ గాంధీ .. సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. రైతు రాజ్యం అంటే ఇలా ఉంటుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మహిపాల్, గుర్రం అజయ్,మాస్ అన్నపూర్ణ,పెనుకుల గట్టయ్య,నేర్పాటి రాజ్ కుమార్,బొచ్చు రాజేందర్,బొచ్చు తిరుపతి,బొచ్చు రాజు, జెన్నె సురేష్,బొచ్చు ప్రభాకర్, గోడుగు పైడయ్య,పెనుకుల సంపత్,నేర్పాటి భరత్,నేర్పాటి స్వామి,నేర్పాటి కొమురయ్య, గుడిపాక రమేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అచ్చమ్మ కు చేయూత



అక్షర విజేత గద్వాల్ టౌన్

వడ్డేపల్లి మున్సిపాలిటీపరధిలోని శాంతినగర్ లో ఏలాంటి ఆదరణ లేకుండా జీవిస్తున్న అచ్చమ్మ కు 2200 రూపాయల తో పాటు, నెలకు సరిపడ నిత్యావసర సరుకులను శాంతినగర్ సేవా సమితి వడ్డేపల్లి సభ్యులు ఆదివారం రోజు అందించారు.ఈ సందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతు.గత నెల నుంచి అచ్చమ్మ కు సేవా సమితి ఆర్థిక సహాయము అందిస్తు వస్తుందని, ఈ నెల లో దాతలు మొబైల్స్ వేణు, గాయత్రి శ్రీను, గౌసియా, శ్రీను సార్, మార్కెట్ మోహిన్, దేవేందర్ రెడ్డి దాత ల సహకారం తో రూ. 1800 నిత్యావసర సరుకులు ఇచ్చి, 2200 రూపాయలు అందించమని, అచ్చమ్మ కు ఒక ఆధారం దొరికే వరకు సేవా సమితి అండగా ఉంటుంది అని సేవా సమితి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమం లో షేక్ అస్లాం షరీఫ్, హన్మి రెడ్డి, వెంకటేష్, దొండే రమేష్,రాజు,శివుడు,మాలిక్,ఆటో ఖలీల్ పాల్గొన్నారు

## ప్రకృతి పరిరక్షణకు కృషి చేద్దాం - ప్రకృతిని కాపాడుకుందాం.....

### మాజీ జెడ్పి చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరితమ్మ...



అక్షర విజేత గద్వాల్ టౌన్

నేడు ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా మాజీ జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ మాట్లాడుతూ ప్లాస్టిక్ భూతాన్ని తరిమివేద్దామని, కాలుష్యాన్ని పారదోలుతు. ప్రకృతి విధ్వంసాన్ని ఆపేద్దామని.చేయి చేయి కలుపుదాం.అందరం మొక్కలను నాటుదాం.ప్రకృతిని పరిరక్షించుకుందమని. ప్లాస్టిక్ భూతాన్ని తరిమివేద్దామని, కాలుష్యాన్ని పారదోలుతు. ప్రకృతి విధ్వంసాన్ని ఆపేద్దామని.చేయి చేయి కలుపుదాం.అందరం ప్రకృతిని పరిరక్షించుకుందమని. .భావితరాలకు అందమైన ప్రపంచాన్ని అందించేలా ప్రతి ఒకరు కృషి చేయాలని సరితమ్మ పిలుపునిచ్చార

## పిఠాపురం మాజీ ఎమ్మెల్యే. వర్మ కు నేడు జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘన సత్కారం

### గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ డి సువర్ణ రాజు



అక్షర విజేత, గోపాలపురం,

తూర్పుగోదావరి జిల్లా, గోపాలపురం నియోజకవర్గం, గోపాలపురం జనసేన పార్టీ ఆధ్వర్యంలో. సోమవారం నాడు దేవరపల్లి మండలం త్యాజంపూడి గ్రామంలో ఘన సన్మానం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు తెలియజేశారు. దేవరపల్లిలో స్థానిక బస్టాండ్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం ర్యాలీ గా బయలుదేరి త్యాజంపూడి చేరుకుంటామని ఆయన తెలిపారు.నియోజకవర్గ కూటమి నాయకులకు, కార్యకర్తలకు, జనసేన సైనికులకు వీర మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని డి సువర్ణ రాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం దేవరపల్లి మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో, త్యాజంపూడి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ర్యాలీ అనంతరం జనసేన, తెలుగుదేశం, బిజెపి, ముఖ్య నాయకులు ఆధ్వర్యంలో పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ కు ఈ సత్కారం నిర్వహిస్తున్నట్లు నియోజవర్గ ఇన్చార్జి డి సువర్ణ రాజు తెలియజేశారు.

## నిరుపేద వృద్ధుల జీవితాలలో వెలుగులు నింపుతున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్







అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహాదేవ్ పూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వచించడం జరిగింది. అలాగే కంటి సమస్యతో బాధపడే నిరుపేద వృద్ధులు సుమారు 50 మంది ఈ క్యాంపుకు తరలివచ్చారు. కంటి వైద్య శిబిరానికి తరలివచ్చిన వృద్ధులను సోమవారం రోజున సొంత ఖర్చులతో ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసి..కరీంనగర్ కంటి ఆసుపత్రికి తీసుకువెళ్లి..ఉచితంగా కంటి ఆపరేషన్ చేయిస్తామని ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి తెలిపారు. ఈ కార్యక్రమానికి కంటి స్పెషలిస్ట్ డాక్టర్ దత్త గౌడ్, డాక్టర్ సహాయకులు షంషేర్, బల్ల శ్రావణ్, చింతకింది రాజు, నేన్నాల మల్లికార్జున్ తదితరలు పాల్గొన్నారు.

## అడిషనల్ ఎస్పీగా పదోన్నతి పొందిన ఆర్మూర్ ఏసిపి బస్వా రెడ్డి



అక్షర విజేత, మోర్తాడ్ :

ఆర్మూర్ ఏ.సీ.పీ.గా విధులు నిర్వహిస్తున్నబస్వారెడ్డి అడిషనల్ ఎస్పీగా పదోన్నతి పొందారు. అడిషనల్ ఎస్పీగా పదోన్నతి పొందిన జి.బస్వా రెడ్డిని డిజిపి కార్యాలయంలో రిపోర్టు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేశారు. పదోన్నతి పొందడంతో ఆర్మూర్ పట్టణంలోని సీ.ఐ.లు, ఎస్సైలు, ఏఎస్ఐలు, ఆర్మూర్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లో ఎస్ఐలు, సిఐలు, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్ ,కానిస్టేబుళ్లు ప్రత్యేక కృతజ్ఞతలు

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
STAY CONNECTED
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
సోమవారం జూలై 29,2024
హైదరాబాద్

# పడకేసిన పారిశుధ్యం

## పంచాయతీల్లో పైసలు లేక, అస్తవ్యస్తంగా మారిన పాలన
## ఖాళీ అయిన గ్రామపంచాయతీ అకౌంట్లు
## ఆగిన 15వ ఆర్థిక సంఘం నిధులు
## ఏడాదిగా అందని స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ పైసలు
## శానిటేషన్ పనులకు తిప్పలు పడుతున్న ఆఫీసర్లు







అక్షర విజేత, కరీంనగర్:
ఇటు స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి, అటు 15వ ఆర్థిక సంఘం నుంచి నిధులు రాకపోవడంతో పల్లెల్లో పాలన పడకేసింది. ఫిబ్రవరి 4న సర్పంచుల పదవీకాలం ముగియగా, జెడ్పిటిసిలు ఎంపిటిసిల పదవీకాలం కూడా పూర్తయింది. దీంతో పంచాయతీల బాధ్యతలను స్పెషల్ ఆఫీసర్లకు అప్పగించారు. పల్లెల్లో పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టాలని, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించడంతో కలెక్టర్లు అన్ని గ్రామాలు, పట్టణాల్లో పిలుపునిచ్చారు. కానీ ఖర్చు చేద్దామంటే నయా పైస లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గ్రామపంచాయతీలకు స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి రావాల్సిన నిధులు, ఏడాదిగా 15 ఆర్థిక సంఘం నుంచి రావాల్సిన ఆగిపోయాయి. ప్రతి మూడు నెలలకు ఒకసారి రావాల్సిన ఆర్థిక సంఘం నిధులను గత ప్రభుత్వం ఆపివేసింది. కేంద్రం నుంచి డైరెక్ట్ గా గ్రామపంచాయతీ ఖాతాల్లో జమ కావలసిన నిధులను గత ప్రభుత్వం పల్లె ప్రగతి పేరుతో విడుదల చేసింది, కానీ కేంద్రం నుంచి వచ్చిన నిదులతో పాటు ఎస్ ఎఫ్ సి నిధులను సైతం గత ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలకు ముందే ఊడ్చేసింది. దీంతో ఇప్పుడు పైసలు లేక గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారుల పాలన అడుగు కూడా ముందుకు పడడం లేదు. మెయింటనెన్స్ కోసం మేజర్ గ్రామపంచాయతీలకు నెలకు రూ. 2.50 లక్షలు. మైనర్ గ్రామపంచాయతీలకు రూ. 1.50 లక్షల ఖర్చు అవసరం అవుతుంది. ప్రస్తుతం గ్రామపంచాయతీ ఖాతాల్లో చిల్లి గవ్వ లేకపోవడంతో బ్లీచింగ్ పౌడర్ కొనేందుకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని అధికారులు చెబుతున్నారు. వర్షాకాలం సీజనల్ వ్యాధుల నుంచి ప్రజలను కాపాడేందుకు దోమల నివారణ, మురుగు కాలువల క్లీనింగ్, మంచినీళ్ల ట్యాంకులు, బావుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లాల్సి ఉంటుంది. అలాగే గ్రామాల్లో వీధిలైట్లు కాలిపోతే వాటి స్థానాల్లో కొత్తగా బల్బులు బిగించాల్సి ఉంటుంది. అలాగే దోమల నివారణకు ఫాగింగి ఖర్చు కనీసం 10 నుంచి 15 వేల రూపాయల వరకు ఖర్చు చేయాల్సి ఉంటుంది. కానీ పంచాయతీల్లో పైసలు లేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టకపోవడంతో గ్రామాల్లో మురుగు నీరు, చెత్తాచెదారం కుప్పలుగా పేరుకుపోతున్నాయి. పంచాయతీలకు రావలసిన ఇంటి పన్నులు కూడా వసూలు కావడం లేదు. గ్రామాల్లో చెత్తాచెదారం సేకరించడం కోసం గత ప్రభుత్వం ట్రాక్టర్లను కొనుగోలు చేసింది. డీజిల్ కోసం డబ్బులు లేవని ట్రాక్టర్లను పక్కన పెట్టేశారు. ఎస్ ఎఫ్ సి నిధులు వస్తాయన్న ఆలోచనతో కొందరు సర్పంచులు ట్రాక్టర్లను కొనుగోలు చేశారు. ఇప్పుడు ఆ నిధులు రాకపోవడంతో కిస్తీలు కట్టడానికి ఇబ్బందులు పడుతున్నారు. గ్రామపంచాయతీలో జనాభా ప్రాతిపదికన గత ప్రభుత్వం మల్టీపర్పస్ వర్కర్లను నియమించింది. ప్రతి గ్రామంలో ముగ్గురి నుంచి పది మంది వరకు పనిచేస్తున్నారు. వీరికి ప్రతినెల గ్రామపంచాయతీ నుంచే వేతనాలు చెల్లించాల్సి ఉంటుంది. కానీ గత ప్రభుత్వం వీళ్ళ వేతనాలను నిలిపివేసింది. అలాగే సర్పంచుల పదవీకాలం ముగిసే నాటికే గ్రామాల్లో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు పెండింగ్ లోనాటికే గ్రామాల్లో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి. వీటి కోసం మాజీ సర్పంచులు ఎమ్మెల్యేలు, ఆఫీసర్ల చుట్టూ తిరుగుతున్నారు. కానీ పంచాయతీల్లో పైసలు లేక పాలన గాడి తప్పడంతో ఇటు ప్రజాప్రతినిధులు. ప్రత్యేక అధికారులు గ్రామాల్లోకి వెళ్లలేని పరిస్థితి నెలకొంది.

## మీరాలం మండి మహాంకాళేశ్వర అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి జూపల్లి



అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో
మీరాలం మండి శ్రీ మహాంకాళేశ్వర అమ్మవారికి పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు దేవాదాయ శాఖ అధికారులు, అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు మంత్రి జూపల్లికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా జీవించేలా ఆశీస్సులు కలకాలం కొనసాగాలని ఆకాంక్షించారు..

## కేటిదొడ్డి మండలంలో బాసు హనుమంతు నాయుడు సుడిగాలి పర్యటన..

**కార్యకర్తలు ఎవరు అధర్య పడొద్దు.నేను మీకు అండగా ఉంటాం.**

**మండలంలోని పలు గ్రామాలలో పార్టీ నాయకులను కలిసి భరోసా ఇచ్చిన**

**జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు**



అక్షర విజేత గద్వాల్ టౌన్
నియోజకవర్గంలో ప్రతి ఒక్క కార్యకర్తకు ఏ ఆపద వచ్చినా తనను సంప్రదించాలని అని బాసు హనుమంతు నాయుడు అన్నారు..ఆదివారం గద్వాల్ నియోజకవర్గ కేటీ దొడ్డి మండలం పరిధిలోనిచింతలకుంట,సోంపురం,మల్లాపురం గ్రామాలలో వారు పర్యటించారు..స్థానిక గ్రామాల పార్టీ నాయకులు,కార్యకర్తలు లనూ కలిసి,వారికి భరోసా ఇచ్చారు..ఈ సందర్భంగా బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ.భవిష్యత్ మనదేనని... కార్యకర్తలు ఎవరు అధైర్య పడకూడదని అన్నారు. భవిష్యత్తులో గద్వాల్ నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. నడిగడ్డ ప్రజలందరూ బిఆర్ఎస్ పార్టీ వైపు ఉన్నారని వారు కార్యకర్తలకు తెలిపారు..మీకు నేను అండగా ఉంటానని పార్టీ కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నూర్ పాషా,రాజు నాయుడు,బాసు గోపాల్,వీరేష్,కిష్టప్ప,ధనుంజయ్,ఎల్లయ్య గౌడ్,రఘు రెడ్డి, తాయప్ప,ఈరన్న,గోవిందు,సురేందర్,మహబూబ్ సబ్, ఆంజనేయులు,తిక్కన్న,భీమయ్య,చిన్న ఆంజనేయులు, రవి,మల్దకల్,నర్సింహులు,మరియు వివిధ గ్రామాల పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ మరియు జహీరాబాద్ ఎంపీ సురేష్ శేట్కర్ ఆధ్వర్యంలో సిఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ





అక్షర విజేత నిజాంసాగర్
కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు ఎల్లారెడ్డి స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ మరియు జహీరాబాద్ ఎంపీ సురేష్ శేట్కర్ ఆధ్వర్యంలో సిఎం.ఆర్.ఎఫ్ చెకులు పంపిణీ చేయడం జరిగింది. ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలోనీ 8 మండలాలకు చెందిన 113 మంది లబ్దిదారులకు 50 లక్షల విలువ గల చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.
ఈ సందర్భంగా ఎంపీ సురేష్ శేట్కర్ మాట్లాడుతూ తన గెలువు కోసం నిరంతరం కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కొరకు ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజల తరపున పార్లమెంటు లో గళం విప్పి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ ఎంపీ గా గెలిచిన తర్వాత మొదటి సారి ఎల్లారెడ్డి నియోజకవర్గనికి వచ్చిన సురేష్ శేట్కర్ కి అభినందనలు తెలిపారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అన్నారు. ఎంపీ నిధులతో కూడా ఎల్లారెడ్డి అభివృద్ధి చేస్తాం అని తెలిపారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యానాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

## జోగులంబ గద్వాల్ జిల్లాలో యువజన కాంగ్రెస్ ఎలక్షన్ సందర్భంగా హడావుడి. దీని సందర్భంగా ఒక జర్నలిస్ట్ వేసిన వ్యాసం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులకి ఇబ్బందికరంగా ఉన్నది

ఇది చేసింది ఇంటి దొంగలే
అక్షర విజేత గద్వాల్ టోన్
జోగులాంబ గద్వాల్ నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా రాజకీయ పరిణామాలలో తో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెటు వెళ్లాలని ఆలోచనలో ఉన్న సమయం సందర్భంగా.ప్రజలు కూడా ఏ విధంగా ఆలోచించాలని ఆలోచనతో ఉన్న సందర్భంగా...ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇబ్బంది పడుతున్న సమయం సందర్భంగా... యువజన కాంగ్రెస్ ఎలక్షన్ రావడం జరిగినది. ఇలాంటి సమయంలో కొన్ని వ్యక్తులు కొన్ని స్వార్థాల కోసం లోపకారి మాటలని బయటపెట్టి ఒక విలేఖరికి తప్పుదోవ పట్టించడం జరిగినది. దయచేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వం పాటించి రాబోయే యూత్ కాంగ్రెస్ ఎలక్షన్ లో తమకి నచ్చిన వ్యక్తికి ఓటు వేసి గెలిపించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా.
భారత రాజ్యాంగంలో ప్రజాస్వామ్యంలో ఎలక్షన్లు ఎలా జరుగుతాయో కాంగ్రెస్ పార్టీ లో కూడా ప్రజాస్వామ్యంలో అలాంటి ప్రజాస్వామ్య ఎలక్షన్ జరుగుతున్నది అందుకే ప్రజాస్వామ్యం అంటే కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ అంటే ప్రజాస్వామ్యం.కాంగ్రెస్ పార్టీ పెద్దలు కూడా కొంచెం గద్వాల్ మీద శ్రద్ధ పెట్టి ఇక్కడ వర్గాల పోరు ఎక్కువగా ఉన్నది దాని అనుగుణంగా పైనుంచి వ్యక్తులని అధికారులుగా నియమించి యూత్ కాంగ్రెస్ ఎలక్షన్ జరిపించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా

## రాయలకి ఆత్మీయ అభినందన సభ నిర్వహించిన ఖమ్మం గ్రానైట్ ఫ్యాక్టరీ ఓనర్స్ అసోసియేషన్



అక్షర విజేత ఖమ్మం టౌన్ :-
గొరిల్లా పార్క్ లో ఖమ్మం గ్రానైట్ ఫ్యాక్టరీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు కి ఆత్మీయ అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాయల ని ఘనంగా సన్మానించిన నాయకులు శ్రీ సాధు రమేష్ రెడ్డి ఈసందర్భంగా సాధు రమేష్ రెడ్డి మాట్లాడుతూ గ్రానైట్ అసోసియేషన్ నాయకుల తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.
ఈ కార్యక్రమంలో గ్రానైట్ అసోసియేషన్ సభ్యులు మరియు గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానులు పారా నాగేశ్వరరావు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## ఘనంగా త్రిశక్తి అష్టలక్ష్మికి బోనాల పండుగ ఉత్సవాలు.





అక్షర విజేత మందమర్రి
మందమర్రి మండలంలోని బురదగూడెంలోని త్రిశక్తి అష్టలక్ష్మి అమ్మవారి కి ఆదివారం ఆషాడ మాసం సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున బోనాల సమర్పించారు స్థానిక అంగడి బజార్ లోని సీఎస్పీ రోడ్డు నుండి మొదలైన బోనాల జాతర పాత బస్టాండు మీదుగా ఊరేగింపుగా సాగి బురదగుడంలోని అమ్మవారి ఆలయానికి చేరుకున్నది ఈ సందర్భంగా డప్పు చప్పులతో శివసత్తుల పూనకాలతో బోనాలతో ఘనంగా ఊరేగింపు సాగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన మాజీ జెడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి మాజీ ఎమ్మెల్యే బోనం ఎత్తుకొని ఊరేగింపులో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మరియు మాజీ జెడ్పీ చైర్మన్ నల్లాల భాగ్యలక్ష్మి ఓదెలు మాట్లాడుతూ వర్షాలు బాగా కురవాలని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆ అమ్మవారిని కోరుకున్నట్లు వారి పేర్కొన్నారు ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నదని ఇందులో భాగంగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు రేవంత్ రెడ్డి సర్కార్ పూర్తిగా పేదల కోసం పనిచేస్తున్న ప్రభుత్వమని పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆలయ పూజారి సతీష్ భవాని దంపతులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు అదేవిధంగా జడ్పీ చైర్ పర్సన్ భాగ్యలక్ష్మి . ఓదెలు.దంపతులను ఘనంగా సన్మానించారు అనంతరం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు సుదర్శన్ మంద భాస్కర్ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్ కిరణ్ తిరుమలరెడ్డి మరియు స్థానికులు అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## 112 వ మన్ కి బాత్ వీక్షించిన బీజేపీ జోగులాంబ గద్వాల జిల్లా బీజేపీ అధ్యక్షులు రామచంద్రారెడ్డి



అక్షర విజేత గద్వాల్ టౌన్
ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా నిరంతరంగా నిర్వహిస్తున్న మన్ కి బాత్ కార్యక్రమాన్ని అయిజ మున్సిపాలిటీ పరిధిలో భరత్ నగర్ కాలనీ వాసులతో కలిసి వీక్షించి అనంతరం లిజిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతి మాసం చివరి ఆదివారం రోజు ఎంతో విలువైన సమాచారాన్ని మనసులో మాట కార్యక్రమంలో తెలియజేస్తారని అన్నారు ఈ మాసంలో నరేంద్ర మోడీ చేనేత వస్త్రాలు, ఖాది వస్త్రాలు ధరించి చేనేత కార్మికులకు చేయూతనివ్వాలని, ప్లాస్టిక్ వస్తువులు వినియోగించకుండా పర్యావరణాన్ని కాపాడుదామని దేశంలో ప్రతి ఒక్కరూ తల్లి పేరు మీద మొక్క నాటి పర్యావరణాన్ని కాపాడదమని , అదేవిధంగా ఆగస్టు 15వ తేదీ హర్గర్ తిరంగా కార్యక్రమాన్ని చేపట్టి ప్రతి ఒక్కరూ లిఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి సెల్ఫీ దిగాలని మరియు డ్రగ్స్ రహిత భారతదేశంగా తీర్చిదిద్దామని దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఎక్కడైనా డ్రగ్స్ వాడుతున్నట్లు మీకు తెలిస్తే 1933 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరని ఇచ్చి డ్రగ్స్ రహిత భారత్ కి మీ వంతు సహకారం కావాలని టోల్ ఫ్రీ కు ఫోన్ చేసిన వ్యక్తి పేరు గోప్యంగా ఉంచుతామని అన్నారు ఇలాంటి ఎన్నో చక్కటి విషయాలు చెప్పి విలువైన సమాచారాన్ని ప్రధానమంత్రి ప్రతినెల ఇస్తున్నారని జిల్లా అధ్యక్షులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అయిజ మండల బిజెపి అధ్యక్షులు గోపాలకృష్ణ పట్టణ ప్రధాన కార్యదర్శి కంపాటి భగత్ రెడ్డి జిల్లా నాయకులు మేడికొండ బీమ్సేన్ రావు పట్టణ ఓబిసి అధ్యక్షులు బోయ వెంకటేష్ లక్ష్మణాచారి గాండ్ల విక్రం వీర రాఘవరెడ్డి కాలనీవాసులు పాల్గొన్నారు
%ళ16:55, 28/07/2024ఠ ం91 84669 06310: జుఅం

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల ప్రక్రియను వేగవంతం చేయండి ఖమ్మం కలెక్టర్ ముజామిల్ ఖాన్ కు మంత్రి తుమ్మల ఆదేశాలు.



అక్షర విజేత ఖమ్మం టౌన్ :-
.ఖమ్మం నియోజక వర్గంలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు సమస్యల పై జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ తో మంత్రి తుమ్మల సమీక్ష జర్నలిస్ట్ ల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించి సత్వరమే ఇళ్ల పట్టాలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలు జారీ చేశారు. అర్హులైన జర్నలిస్ట్ లకు ఇళ్ల స్థలాలు కేటాయించేలా ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఖమ్మం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి తుమ్మల జిల్లా కలెక్టర్, నగర కమిషనర్ తో క్యాంప్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముస్లిం మత పెద్దలతో చర్చించి ఖమ్మం నగరంలో అవసరమున్న చోట ఖబరస్థాన్, షాది ఖానా ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలోనీ అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పరిసరాల పరిశుభ్రత, పచ్చదనం ఉండేలా చూడాలన్నారు.శిథిలావస్థ లో ఉన్న సోషల్ వెల్ఫేర్ , మైనార్టీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ తో పాటు ఇతర ప్రభుత్వ స్కూల్స్ ఏవైనా ఉంటే తక్షణమే ఖాళీ చేసి వాటిని కూల గొట్టి నూతన భవనాల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. అవసరమున్న చోట తాత్కాలిక భవనాల్లో నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలనీ మంత్రి తుమ్మల సూచించారు. ఖమ్మం కార్పొరేషన్ లో శానిటేషన్ విషయంలో అపరిశుభ్రత ఉందని, అసౌకర్యంగా ఉందని ప్రజల నుంచి పిర్యాదులు ఉన్నాయని...మున్సిపల్ కమిషనర్ సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. ఖమ్మం నగరంలో వరద నీరు ఎక్కడ నిలవకుండా డ్రైనేజ్ వ్యవస్థ పటిష్టంగా ఉండేలా మెరుగు పరచాలని సూచించారు. సారథి నగర్ రైల్వే అండర్ బ్రిడ్జి సత్వరమే ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. గోళ్ళ పాడు ఛానల్ ఆధునీకరణ పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.మున్సిపల్ పరిధిలోని ప్రైవేట్ స్థలాల్లో పరిశుభ్రత ఉండేలా యజమానులకు తగిన ఆదేశాలు జారీ చేసి పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పౌర సమాజానికి పెను విపత్తుగా మారిన గంజాయి డ్రగ్స్ మహమ్మారి ఖమ్మం లో కనపడకుండా చేయాలన్నారు. వెలుగు మట్ల అర్బన్ పార్క్ ప్రజలకు ఆహ్లాదం పంచేలా మౌలిక వసతుల కల్పన చేయాలనీ.. మెయిన్ రోడ్ నుంచి పార్క్ వరకు రహదారి మంజూరు అయింది నిర్మాణం సత్వరమే చేపట్టాలని మంత్రి తుమ్మల ఆదేశాలు ఇచ్చారు. గోళ్ళ పాడు ఛానల్ ఆధునీకరణ పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.మున్సిపల్ పరిధిలోని ప్రైవేట్ స్థలాల్లో పరిశు భ్రత ఉండేలా యజమానులకు తగిన ఆదేశాలు జారీ చేసి పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పౌర సమాజానికి పెను విపత్తుగా మారిన గంజాయి డ్రగ్స్ మహమ్మారి ఖమ్మం లో కనపడకుండా చేయాలన్నారు. వెలుగు మట్ల అర్బన్ పార్క్ ప్రజలకు ఆహ్లాదం పంచేలా మౌలిక వసతుల కల్పన చేయాలనీ.. మెయిన్ రోడ్ నుంచి పార్క్ వరకు రహదారి మంజూరు అయింది నిర్మాణం సత్వరమే చేపట్టాలని మంత్రి తుమ్మల ఆదేశాలు ఇచ్చారు. అర్బన్ పార్క్ లో ఆహ్లాదం కోసం ఏయే శాఖలు నిర్మాణం చేపట్టాలో శాఖల వారీగా నివేదిక తయారు చేయఆలని.. వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను మణి హారంలా తీర్చిదిద్దాల నీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## పోలీస్ వారు కాఠిన్యమే కాదు సౌహృదయం గల వారిని నిరూపించిన ఎస్సై గండ్రాతి సతీష్



అక్షర విజేత :నర్సింహులపేట
మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలోని పెద్ద నాగారం గ్రామ నివాసైన మందుల నాగన్న %వా/రా% ముత్తయ్య (లేట్ )అనే యువకుని గురించి సామాజిక మాధ్యమాలలో అతని దీనత్వం గురించి...అందత్వం గల వ్యక్తి తల్లి వృద్ధురాలు ఉండటానికి గూడు లేదు తినడానికి తిండి లేదుఅతని కంజర మోగితేనే కంచంలో అన్నం అని .పలు కథనాలు ప్రసారం కాగా అది చూసి మానవత్వంతో చెలి%శీ%చిన నర్సింహుల పేట సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గంద్రాతి సతీష్. ఆ యువకునికి అండగా నిలబడాలనే సంకల్పంతో పోలీస్ డిపార్ట్మెంట్ వారి సూచనల మేరకు దయార్థ హృదయం గల కొంతమంది వ్యక్తుల సహకారంతో ఆ యువకునికి 20 రోజుల వ్యవధిలో రెండు గదుల ఇల్లు నిర్మించి జిల్లా సూపరింటె%శీ%డె%శీ%ట్ ఆఫ్ పోలీస్ సుదీర్ రా%శీ%నాథ్ కేకన్ ఐ. పి. యస్.చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసి ఆ గృహం వారికి అప్పగించడం జరిగింది. ఇలాంటి సామాజిక కార్యక్రమాలు చేసినందుకుగాను నర్సింహులపేట ఎస్ఐ సతీష్ ను అభినందించారు ఈ కార్యక్రమంలో తనకు సహకరించిన పోలీస్ శాఖ సిబ్బందికి మరియు సహకరించిన దాతలకు ఎస్ఐ సతీష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సూపరింటెండె%శీ%ట్ ఆఫ్ పోలీస్ సుధీర్ రా%శీ%నాథ్ కేకన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని వారి ఉజ్వల భవిష్యత్తును చక్కగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు,జిల్లాలో గుడుంబా మరియు గంజాయి మహమ్మరిని తరిమికొట్టాలని పోలీస్ శాఖ వారు కఠినంగా వ్యవహరించాలని సూచించారు ఇప్పటికే రాష్ట్ర సరిహద్దుల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటు చేసి ప్రత్యేకమైన నిఘా ఏర్పాటు చేయడం అయిందని తెలిపారు. ఈ కార్యక్రమం లొ తొర్రూర్ డి. యస్.పి. సురేష్. సి ఐ %ు%. సంజీవ. కానిస్టేబుల్స్ హెడ్ కానిస్టేబుల్ కృష్ణ. తప్పట్ల రమేష్.ఎం యాకయ్య పె%శీ%డం వెంకన్న రమేష్ విజయ్ కుమార్. సంతోస్ తదితరులు పాల్గొన్నారు

## వర్షాలకు ఇల్లు కూలిన బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం లో గల మెండోరా మండల కేంద్రానికి చెందిన గోలి అమ్మాయి కి చెందిన ఇల్లు, చెన్న నర్సు కు చెందిన ఇల్లు, కంఠం దేవాయి కి చెందిన ఇల్లు ఇటీవల కురిసినభారీ వర్షాలకు ముగ్గురు ఇండ్లు కూలిపోయాయి. ఇల్లు కూలిపోయి బాధితులు ఆందోళనలో ఉన్న గూడును సైతం కోల్పోయామని బాధితులు తీవ్ర దుఃఖంలో ఉన్నారు. ఈ విషయం మెండోర మండల,గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సమాచారం తెలుసుకున్నారు. భారీ వర్షాలకు ఇల్లు కూలిపోయి తీవ్ర బాధ లో ఉన్న ముగ్గురు కుటుంబాలకు తాత్కాలికంగా ఒక్కొక్క కుటుంబానికి పదివేల రూపాయల చొప్పున, మూడు కుటుంబాలకు 30 వేల ఆర్థిక సాయం బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి బాధితులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి చెందిన, మంత్రులు ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ పదవులు పొందిన, ఎమ్మెల్సీలు ద్వారా సీఎం రేవంత్ రెడ్డి టికెట్ తీసుకెళ్లి ప్రభుత్వ తరపున అన్ని రకాలుగా సహకారాలు అందిస్తామని బాల్కొండ నియోజకవర్గం ఇన్చార్జి కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇల్లు కోల్పోయిన మూడు కుటుంబాల బాధితుల నష్టం పై వెంటనే అంచనా వేసి నివేదిక అందించాలని సంబంధిత శాఖ అధికారులకు నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా ఎవరైనా పాత ఇళ్లల్లో, శిథిలవస్థకు చేరిన ఇళ్లను గుర్తించి, వెంటనే వారికి ఇతర ప్రాంతాల్లో సౌకర్యాలు కల్పించాలని, ప్రమాదాలు జరగక ముందే అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మెండోరా మండల, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
సోమవారం జూలై 29,2024

## అమరవీరుల త్యాగాలు యువతకు స్ఫూర్తి..

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలు నేటి యువత పూర్తిగా తీసుకొని దేశానికి సేవలు అందించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎంట్రన్స్ గేటు వద్ద ఉన్న అమర జవాను స్థూపం వద్ద మాజీ సైనికుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి హాజరయ్యారు. అనంతరం అమర జవాన్ స్తూపం వద్ద పుష్పగుచ్చం పెట్టి ఎమ్మెల్యే ఘన నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. కార్గిల్ యుద్దాన్ని మన దేశం గెలిచి పాతిక సంవత్సరాల అవుతుందని అన్నారు. యుద్ధంలో మన సైనికులు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి పట్టణ కాంగ్రెస్ నేతలు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ తల్లిదండ్రుల దినోత్సవ, ప్రపంచ ప్రకృతి పరిరక్షణ కు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి వెల్లడి




అక్షర విజేత, మోర్తాడ్ : ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం పురస్కరించుకొని, ప్రపంచ తల్లిదండ్రుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బాల్కొండ నియోజక వర్గం ఇన్చార్జ్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ప్రజా నిలయంలో మొక్కలు నాటి ప్రపంచ ప్రకృతి పరిరక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ తల్లిదండ్రుల దినోత్సవం సందర్భంగా తమ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వాలు చేపట్టిన కే.జీ. నుండిపి.జీ వరకు ఉచిత ఉన్నత విద్య అందిస్తుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత స్థాయికి ఎదిగేలా కృషి చేయాలని, తమ కు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు నిత్యం తమ పిల్లలు తల్లిదండ్రులకు పాదాలకు వందనం చేస్తే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని, అంతేగాకుండా సంక్షోభాలు సైతం దూరమవుతాయని ఆయన యువతకు పిలుపునిచ్చారు. ప్రపంచ ప్రకృతి పరిరక్షణ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు పూల మొక్కలు గాని, ఇతరత్రా ఉపయోగపడే మొక్కలు నాటుకొని వాటిని పరిరక్షించడం వల్ల, కాలుష్యం నివారించవచ్చని, స్వచ్ఛమైన గాలిని పిలుస్తూ ఆరోగ్యవంతులుగా ఉంటారని ప్రతి ఒక్కరు ప్రకృతి వనాలు పెంచేందుకు పరిరక్షించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. ప్రపంచ ప్రకృతి పరీ రక్షణ దినోత్సవం, బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని, ప్రపంచ తల్లిదండ్రుల దినోత్సవం పురస్కరించుకొని నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజల తల్లిదండ్రులకు, యువతకు, బోనాల పండుగ నిర్వహించే ప్రజలకు, మహిళలకు, మొక్కలు నాటి ప్రకృతిని రక్షించే ప్రతి ఒక్కరికి బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు

## ప్రతి ఒక్కరూ వనమహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం భీమ్గల్ మున్సిపల్ పరిధిలోగల ఐదవ వార్డు లో కౌన్సిలర్ నరసయ్య తో పాటు పలువురు కౌన్సిలర్లు, మహిళలు వన మహోత్సవ పథకంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బోదిరేనరసయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు తమ ఇంటి ముందు, మా ఇంటి ముందు గల రోడ్ల ముందు మొక్కలను నాటి వాటిని పెద్దవిగా అయ్యేలా సంరక్షించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కన్నె సురేందర్, వార్డు సభ్యుల అధ్యక్షులు నల్లూరు లింబాద్రి, ఈజీఎస్ అధికారి నరసయ్య, మోప్ సిబ్బంది బద్రి జలజ, కవిత, వార్డు కాలనీవాసులు, పాల్గొన్నారు.

# అక్షర విజేత కథనానికి స్పందన

## మానవత్వం చాటుకున్న 28 వ వార్డ్ కౌన్సిలర్ స్వాతి రాజ్ కుమార్

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
అక్షర విజేత దినపత్రికలో బుధవారం అదుపుతప్పితే అంతే సంగతి అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి వికారాబాద్ మున్సిపల్ 28వ వార్డు కౌన్సిలర్ స్వాతి రాజ్ కుమార్ స్పందించి కల్వర్టుపై ఉన్న రంధ్రాన్ని రోజువారి కూలీలతో తన సొంత ఖర్చులతో బాగు చేయించారు. వికారాబాద్ జిల్లా వికారాబాద్ మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి కల్వర్టుపై గత కొన్ని రోజుల క్రితం రాకపోకలు కొనసాగించుటలో కల్వర్టుపై పెద్ద రంధ్రం పడింది. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఆస్పత్రి పక్కలో ఉన్న సెయింట్ జూడ్స్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు చాలా ఆటంకంగా మారింది. అదేవిధంగా బిజెఆర్ చౌరస్తా నుంచి ఆర్టీసీ బస్టాండ్ వెళ్లే మెయిన్ రోడ్డుపై వెళ్లే వాహనాలు కల్వర్టు దగ్గర ఉన్న రంధ్రం దగ్గర ఆసుపత్రికి వెళ్లే వాహనాలు సెయింట్ జోడ్స్ పాఠశాలకు వెళ్లే వాహనాలు నిదానం కావడంతో అటుగా వచ్చే వాహనాలకు ఇబ్బందికరంగా మారిన రోజులు ఎన్నో ఉన్నాయి. దీంతో ట్రాఫిక్ సమస్యలు ఎక్కువగా ఇక్కడే తలెత్తుతుండేవి. అక్షర విజేత పత్రికలో వచ్చిన కథనానికి స్పందించి మానవత్వం చాటుకొని ఎవ్వరు ఇబ్బందులకు గురి కావద్దనే ఉద్దేశంతో 28 వ వార్డు గాంధీ కాలానికి చెందిన కౌన్సిలర్ స్వాతి రాజకుమార్ తన సొంత ఖర్చులతో కల్వర్టుపై ఉన్న



అదుపు తప్పితే అంతే సంగతి

మరమ్మత్తులకు నోచుకోని కల్వర్టు

నెలలు గడుస్తున్న పట్టించుకోని అధికారులు



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
వికారాబాద్ జిల్లా వికారాబాద్ మున్సిపల్ కేంద్రంలో యూదా పుణ్యక్షేత్రం గవర్నమెంట్ హాస్పిటల్ వెళ్లే దారిలో మోరి కల్వర్టు నిర్మించారు. చిన్నపిల్లలు బడికి వెళ్లాలన్నా పెద్దవారికి



రంధ్రాన్ని ఆదివారం రోజు రోజువారి కూలీలతో రంధ్రాన్ని బాగు చేయించారు. అదేవిధంగా ఎన్టీఆర్ చౌరస్తా నుండి ఎన్నెపల్లి వెళ్లే మెయిన్ రోడ్డు లో గత వారం రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్డుల పై రంధ్రాలు పడడంతో వాటిని కూడా మానవత దృక్పథంతో బాగు చేయించారు. కౌన్సిలర్ రాజ్ కుమార్ చేయించిన పనులకు ఆసుపత్రికి వచ్చేవారు పనులకు ఆసుపత్రికి వచ్చేవారు పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు కాలనీవాసులు, రోడ్డుపై వెళుతున్న ప్రయాణికులు ఆయనకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు.

# కులగణన లేకుండా స్థానిక ఎన్నికలను ఒప్పుకోం

**-వగలమారి మాటలతో బీసీలను మభ్యపెడుతున్న సీఎం రేవంత్ రెడ్డి**

**-స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను పెంచాల్సిందే..లేకుంటే బీసీల తిరుగుబాటు తప్పదు**

**-విలేకరుల సమావేశంలో వేముల మహేందర్ గౌడ్**




అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కులగణన చేపట్టి 42 శాతం బీసీ రిజర్వేషన్లను పెంచుతామని కామారెడ్డి డిక్లరేషన్ లో మాట ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి..అది నెరవేర్చి స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలని..లేదంటే బీసీల తిరుగుబాటును చవిచూడాల్సి వస్తుందని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ హెచ్చరించారు. ఆదివారం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ బీసీలను ఎన్నికల్లో మభ్యపెట్టి..ఓట్లు గుంజుకుని అధికారంలోకి వచ్చారని, తీరా సచివాలయంలో ఓటరు గణన ఆధారంగా బీసీ రిజర్వేషన్లు నిర్ధారిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఇది పూర్తిగా బీసీలను నయవంచనకు గురి చేయడమేనని..బీసీలకు కావాల్సింది ఓటరు గణన కాదని, ప్రధాన డిమాండ్ కుల గణన అని మహేందర్ గౌడ్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు గడుస్తున్న బీసీలకు ఇచ్చిన హామీలు నెరవేరడం లేదన్నారు. బడ్జెట్ లోను కోతలు విధించారని వేముల మహేందర్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. రైతు రుణమాఫీ విషయంలో రాహుల్ గాంధీ మాటలు శిలాశాసనంగా భావించి ఓట్లు వేశారని, బీసీల విషయంలోనూ ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోతే బీసీ సంఘాలు సత్తా చూపుతాయన్నారు. రాజకీయంగా బీసీలను అణచి వేయడానికి ప్రభుత్వాలు కుట్రలు పన్నుతున్నాయన్నారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీలతో పెట్టుకుని చింతమడకలో సేద తీరుతున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ మోసం చేయాలని చూస్తే సంఘటితంగా తిరుగుబాటు చేస్తామని హెచ్చరించారు. ముఖ్యమంత్రులు, మంత్రులు అగ్రవర్ణాల వారే ఉన్నప్పుడు స్థానిక ఎన్నికల్లో సర్పంచులు, ఎంపీటీసీలు బీసీల వారు కావద్దా అని ఆయన ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లను జనాభా దామాషా ప్రకారం పెంచాలనే ప్రధాన డిమాండ్ తో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో బీసీ కుల సంఘాల నాయకులంతా రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఒక మాట మాట్లాడి ఇప్పుడు కప్పదాటు వైఖరితో రిజర్వేషన్ల ఊసెత్తకుండా ఎన్నికలకు సిద్ధమవుతున్నట్లు ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. ఓటరు గణన చేపట్టి స్థానికంగా ఎన్నికలు నిర్వహించేందుకు ముఖ్యమంత్రి సన్నాహాలు సాగిస్తున్నారని, బీసీలంతా ప్రభుత్వ వైఖరిని తిప్పికొట్టి రిజర్వేషన్లు పెంచే వరకు..కులగణన చేపట్టే వరకు సంఘటితంగా ఉద్యమాలు చేయాలన్నారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీలను నయవంచనకు గురిచేస్తే ఓటు అనే ఆయుధంతో ప్రభుత్వాన్ని గద్దె దించామని..సీఎం రేవంత్ రెడ్డి బీసీ కులాల లెక్కలు తేల్చకుండా ఆశాస్త్రీయంగా స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే తగిన గుణపాఠం నేర్పుతామన్నారు. బీసీల విషయంలో మాట మార్చి కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. అగ్రకులాల నేతలు ముఖ్యమంత్రులు, మంత్రులుగా చేలామణి అవుతూ..స్థానిక ఎన్నికల్లో సంబంధిత వర్గాల వారికి సర్పంచులు, ఎంపీటీసీ పదవులు కట్టబెట్టేలా కుట్ర పండుతున్నారని మహేందర్ గౌడ్ ఆరోపించారు. చేవెళ్ల బీసీ డిక్లరేషన్ ప్రకారం ఎన్నికల్లో ఇచ్చిన హామీని రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని సూచించారు. సమగ్ర కులగణన చేపట్టి..బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచుతామని రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని సత్వరం నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

# 30 నుండి ప్రభుత్వ పాఠశాలల్లో తిథి భోజన పథకం ప్రారంభం..

అక్షర విజేత, మోర్తాడ్ : కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పీ.ఎం. పోషక కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఈనెల 30 నుండి తిథి భోజన పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయా మండలాల ఎంఈఓ లు తెలిపారు. పాఠశాలల విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించేందుకు, సమాజానికి పాఠశాల విద్యార్థులు చేరువయ్యేలా ఈ కార్యక్రమాన్ని అమలు చేసిందన్నారు. ఇకనుండి గ్రామాలలో ఎవరైనా పుట్టినరోజు, పెళ్లి వేడుకలు, వివాహ దినోత్సవ వేడుకలు, జన్మదినోత్సవ వేడుకలు, పండుగలు నిర్వహించుకునే సమయంలో కుటుంబ సభ్యులకే పరిమితం కాకుండా, విద్యార్థులకు సైతం పండ్ల పంపిణీ, పౌష్టికాహారాన్ని అందించి విద్యార్థులు మరింత ఆరోగ్యవంతులుగా ఉండేందుకు పాటుపడాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కార్యక్రమాన్ని అమలు ప్రతి ఒక్కరు పండగల సమయంలో గానీ, వేడుకలలో గాని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు

ఇకనుండి గ్రామాలలో ఎవరైనా పుట్టినరోజు, పెళ్లి వేడుకలు, వివాహ దినోత్సవ వేడుకలు, జన్మదినోత్సవ వేడుకలు, పండుగలు నిర్వహించుకునే సమయంలో కుటుంబ సభ్యులకే పరిమితం కాకుండా, విద్యార్థులకు సైతం పండ్ల పంపిణీ, పౌష్టికాహారాన్ని అందించి విద్యార్థులు మరింత ఆరోగ్యవంతులుగా ఉండేందుకు పాటుపడాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కార్యక్రమాన్ని అమలు ప్రతి ఒక్కరు పండగల సమయంలో గానీ, వేడుకలలో గాని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు
పౌష్టికాహారంఆహారం తిథి పథకం కింద అందించి సహకరించి విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ పథకాన్ని బాల్కొండ నియోజకవర్గంలోని ఏరుగట్ల మండలంలో ఈనెల 30వ తేదీన ప్రారంభిస్తున్నట్లు పదోనోపాధ్యాయులు కొమరగిరి కృష్ణ చారి తెలిపారు. పర్వదినాల్లో ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఉపాధ్యాయులకు పోషకాహారం అందించి సేవ చేసే భాగ్యం పొందాలన్నారు.



SUBSCRIBE
ENABLE
NOTIFICATION



# సల్లంగా చూడమ్మా..

**. . . గ్రామ దేవతలకు నీరాజనాలు అర్పించిన భక్తజనం.**

**. . . ఉత్సాహంగా పాల్గొన్న యువతీ యువకులు**

**. . . భక్తితో కోళ్లు మేకలు బలి.**

**. . . ఘనంగా ఊర పండుగ**







అక్షర విజేత, నిజామాబాద్ సిటి : యేటా ఆషాఢమాసంలో నిర్వహించే ఊర పండగ నిజామాబాదు నగరంలో ప్రజలు ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని పాడి పంటలు పండాలని సుఖ సంతోషాలతో ఉండాలని దుష్ట శక్తులు దరిచేర వద్దని వేడుకుంటూ నగర ప్రజలు గ్రామ దేవతలను పూజించారు . సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారి బోనాల జాతర రోజునే పండుగ నిర్వహించడం ఆనవాయితీ. ఊర పండుగలో భాగంగా గ్రామదేవతలను ఉదయం నుంచి ప్రజలు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. నగరం భక్తితో పులకరించి ఆధ్యాత్మిక శోభను సంతరించు కుంది. గ్రామ దేవతలకు నీరాజనాలు పలుకుతూ నగరవాసులు భక్తిశ్రద్ధలతో ఊర పండుగను జరుపుకున్నారు. ఊరంతా చల్లగా చూడు తల్లి అంటూ భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని వేడుకున్నారు.

భక్తిశ్రద్ధలతో గ్రామదేవతల ఊరేగింపు............

ఊర పండగ నిర్వహణ కమిటీ అయిన సర్వ సమాజ్ ఆధ్వర్యంలో ఖిల్లా రఘునాథ్ ఆలయం శారదాంబా గద్దె వద్ద గ్రామదేవతలను ఉంచి పసుపు కుంకుమ చెవి పోగులు ఆభరణాలతో విశేషంగా అలంకరించి పూజలు చేశారు. సర్వ సమాజ్ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ కార్యదర్శి బంటు రాజేశ్వర్ కన్వీనర్ రామర్తి గంగాధర్ కుల సంఘాల పెద్దలు పూజలు నిర్వహించారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత గ్రామదేవతల ఊరేగింపు గాజుల పేట్ చౌరస్తా మీదుగా పెద్ద బజార్ చౌరస్తా వరకు చేరుకుంది .అడుగడుగున భక్తులు తొట్టెల కింది నుంచి వెళ్లాలని బారులు తీరారు. పెద్ద బజార్ చౌరస్తా నుంచి రెండు బృందాలుగా విడిపోయి డప్పులు, పోతరాజుల విన్యాసాలు, మహిళల పూనకాలతో ఒక బృందం పొడ లమ్మ నల్ల పోచమ్మ ఆడెల్లి పోచమ్మ పెద్దమ్మ పులి రాట్నం ఆసు తొట్లే లతో ఊరేగింపు దుబ్బ వైపు వెళ్ళింది. రెండో బృందం సిర్నాపల్లి గడి గోల్ హనుమాన్ చౌరస్తా మీదుగా వినాయక నగర్ ఐదు చేతుల పోచమ్మ మత్తడి పోచమ్మ మహాలక్ష్మమ్మ లతో వెళ్ళింది . గాజుల్ పేట్ వివేకానంద చౌరస్తా వద్ద సరి ని పంపిణీ చేశారు. సరి కోసం భక్తులు ఎగబడ్డారు .సరిని నాలుగు గుల్లలు గా విభజించారు. ఒక గుల్ల దుబ్బ వైపు రెండవది వినాయక్ నగర్ మూడవది ఎల్లమ్మ గుట్ట నాలుగవది కంఠేశ్వర్ ప్రాంతాలకు సరి చల్లుకుంటూ వెళ్లారు

ఉత్సాహంగా పాల్గొన్న యువకులు............

ఊర పండుగ సందర్భంగా వాడవాడలా యువకులు ఉత్సాహంగా పాల్గొని గ్రామ దేవతలకు పూజలు నిర్వహించారు. అమ్మవారి గద్దెల వద్ద పసుపు కుంకుమ కొబ్బరికాయ కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. యువత కేకలు వేస్తూ నృత్యాలు చేస్తూ సందడి చేశారు.

నగరం గ్రామీణ వాతావరణం........

నగరం గ్రామీణ వాతావరణం గా మారింది. మహిళలు పూనకాలతో అమ్మవార్ల ప్రతిరూపమైన తొట్టెల కింద నుంచి వెళ్లేందుకు భక్తులు బారులు తీరారు. పలు వీధి చౌరస్తాలో ప్రజలు మేకలు గొర్రెలను కోళ్లను బలి ఇస్తూ కల్లు సాకలు పోస్తూ కొబ్బరికాయలు కొడుతూ మొక్కులు తీర్చుకున్నారు. పాడిపంటలు ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేలా దీవించాలని వేడుకుంటూ గ్రామ దేవతలను నగర ప్రజలు భక్తిశ్రద్ధలతో వేడుకున్నారు.

వాడ వాడ లో గ్రామ దేవతలకు పూజలు.....

వాడ వాడ లో గ్రామదేవతలకు భక్తులు పూజలు నిర్వహించారు. వీధుల మధ్యలో గ్రామ దేవతలకు ప్రజలు నీరాజనం పలికారు. భక్తిభావంతో అమ్మవారికి పసుపు ,కుంకుమ, ఒడిబియ్యం ,చీర జాకెట్ పీస్ బోనాలు సమర్పించుకున్నారు. నగరంలోని ఖిల్లా రఘునాథ్ ఆలయం వద్ద వివేకానంద చౌరస్తా గాజులపేట పెద్ద బజార్ చౌరస్తా వినాయక్ నగర్ తదితర ప్రాంతాల్లో వీధి వీధి కి ప్రజలు కొబ్బరికాయలు కొడుతూ కోళ్లు బలి ఇచ్చారు. అడుగడుగునా గ్రామ దేవతలకు పసుపు కుంకుమ పూలు కొబ్బరి కాయలు సమర్పించుకున్నారు.

ప్రముఖుల ప్రత్యేక పూజలు..

ఇందూరు నగరంలోని ఊర పండుగ సందర్భంగా నగర అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండి ప్రజలు ఎటువంటి రోగాల బారిన పడకుండా ఉండాలని ఆకాంక్షించారు . సర్వ సమాజ్ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పాడిపంటలు ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేలా దీవించాలని వేడుకుంటూ ఏటా ఆషాడమాసంలో ఊర పండుగ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది అన్నారు. గ్రామ దేవతలు నగర ప్రజలను చల్లగా చూడాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు మమత ఇల్లెందుల ప్రభాకర్ , సీనియర్ నాయకులు బెల్లాల్ పోతన్న, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు స్వామి యాదవ్, మల్లేష్ యాదవ్, సర్వ సమాజ్ కమిటీ కో కన్వీనర్ ఆదే ప్రవీణ్, వివిధ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిల్ మహమ్మద్ కు సామాజిక సేవ రంగంలో డాక్టరేట్

**-గ్లోబల్ హ్యూమన్ యూనివర్సిటీ ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన డాక్టరేట్ గ్రహీత అదిల్**

**-డాక్టరేట్ అవార్డుతో నా బాధ్యత మరింత పెరిగింది**

**-డాక్టరేట్ అవార్డు గ్రహీత అదిల్ మహమ్మద్**







అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
గ్లోబల్ హ్యూమన్ పీస్ ఇంటర్నేషనల్ వర్చువల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో పీపుల్ ఫోరం ఆఫ్ ఇండియా భారత్ సేవక్ సమాజ్ వారు ఢిల్లీలోని శ్రీ సత్య సాయి ఆడిటోరియంలో నిర్వహించిన వివిధ రంగాలతో పాటు సామాజిక సేవా రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న ప్రముఖులకు గౌరవ డాక్టరేట్ ప్రదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రం వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం ఆదిల్ గ్రూప్స్ చైర్మన్ మరియు మన్నెగూడ మాజీ ఎంపీటీసీ సయ్యద్ ఆదిల్ అహ్మద్ సామాజిక సేవా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న ఆదిల్ గ్రూప్స్ చైర్మన్,మన్నెగూడ మాజీ ఎంపీటీసీ సయ్యద్ ఆదిల్ అహ్మద్ సేవలను గుర్తించి గ్లోబల్ హ్యూమన్ పీస్ సంస్థ ప్రశంసించి వారి సేవలను గుర్తిస్తూ సామాజిక సేవ రంగంలో గౌరవ డాక్టరేట్ పట్టను గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్శిటీ వ్యవస్థాపకులు డాక్టర్ మానుఏల్, వరల్డ్ పీస్ ఇనిస్టిట్యూట్ యునైటెడ్ నేషన్ ఫౌండర్ డాక్టర్ పర్విందర్ సింగ్ మరియు తమిళనాడు స్పెషల్ కమిషనర్, రిటైర్డ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఐఏఎస్ సంపత్ కుమార్ చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ తో పాటు జాతీయ ఏపీజే అబ్దుల్ కలాం అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా ఆదిల్ గ్రూప్స్ చైర్మన్ మన్నెగూడ మాజీ ఎంపీటీసీ సయ్యద్ ఆదిల్ అహ్మద్ మాట్లాడుతూ ఈ గౌరవ డాక్టరేట్ పట్టాతో తన బాధ్యత మరింత పెరిగిందని నేను చేస్తున్న సేవలను గుర్తించిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్శిటీ సంస్థ ప్రతినిధులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెల్పుతూ ఈ ఉత్సాహంతో తమ సేవాకార్యక్రమాలను మరింత ముందుకు తీసుకుని వెళ్తానని అదే విధంగా జిల్లా ప్రజలకు సేవలందించేందుకు తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు.ఆదిల్ గ్రూప్స్ చైర్మన్ మన్నెగూడ మాజీ ఎంపీటీసీ సయ్యద్ ఆదిల్ అహ్మద్ కు గౌరవ డాక్టరేట్ రావడం పట్ల జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు అదే విధంగా సామాజిక సేవకు దక్కిన ఉన్నత గౌరవం అని డాక్టర్ సయ్యద్ ఆదిల్ అభిమానులు వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# గుంతలు పూడ్చండి, ప్రమాదాలను నివారించండి



అక్షర విజేత, మోర్తాడ్ బాల్కొండ
నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ కార్యాలయాలైన ఈ.జి.ఎస్. ఐ.కె.పి. మండల పరిషత్ హాలు ముందు గత వారం పది రోజులుగా చిరు జల్లుల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల కార్యాలయం వద్ద గల పలు కార్యాలయం ముందు వర్షపునీటితో గుంత నిండి ప్రమాదాలకు నిలయంగా మారింది. ప్రతిరోజు ఐ.కె.పి. వి.వో.లు, సి.ఏ.లు, మండలంలోని ఆయా గ్రామాల స్వయం సహాయక గ్రూప్ మహిళలు, విధులునిర్వర్తించేందుకు ఏపీఎం తోపాటు, ససలుసైతం వస్తు వెళ్తుంటారు. ఈ.జి.ఎస్. కార్యాలయానికి సైతం నిత్యం ఉపాధి హామీ కూలీలు వచ్చి వెళుతుంటారు వెళుతుంటారు. పక్కనేగల పౌర సరఫరాల గిడ్డంగి కూలీలు సైతం ప్రతిరోజు వస్తూ వెళ్తుంటారు. మండల పరిషత్ హాలు ముందు గల ప్రాంతంలో సిసి తో కొంత నిర్మించారు. అదేవిధంగా కార్యాలయం ఈజీఎస్, ఐకెపి, కార్యాలయం ముందు సైతం సీసీతో కొంతమేరకు నిర్మించారు. సీసీతో నిర్మించిన ప్రాంతాలు కూడా వర్షపు జల్లులకు పాకురూపట్టి జారిపడే అవకాశాలు అధికంగా ఉన్నాయి. పాకురూ సైతం ఉపాధి హామీకూలీలతో శుభ్రం చేయించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రమాదాలకు నిలయంగా వర్షపునీటితో ప్రమాదకరంగా గుంతక మారిందని పలు పత్రికలలో వార్త కథనాలు రావడంతో అధికారులు నామమాత్రంగా వర్షపునీటి గుంతలో బేల్స్ వేసి చేతులు దులుపుకున్నారని సర్వత్ర అధికారుల తీరు పట్ల విమర్శలువెల్లువెత్తుతున్నాయి. వర్షపు నీటితో కార్యాలయాల ముందు ప్రమాదకరంగా మారిన ప్రాంతంలో మొరం పోయించి, చదును చేయించాలని, లేదా ఆ కొంత ప్రాంతంలో సీ.సీ .తో నిర్మాణం పనులు చేపట్టాలని కార్యాలకు వచ్చి పోయే లబ్ధిదారులు, మహిళలు, పలువురు క్రింది స్థాయి అధికారులు సైతం కోరుతున్నారు. సీజనల్ వ్యాధులు సోకకుండా పారిశుద్ధం, పరిశుభ్రత పాటించాలని, పలు శాఖల అధికారులు ప్రచారం చేస్తున్నప్పటికీ, నిత్యం కార్యాలయాలకు వచ్చే ప్రాంతంలోనే ఈ గుంతలు పూర్తక పోవడం పట్ల అధికారులు ప్రచారానికే పరిమితమయ్యారని, ఆరోపణలు గుప్పిస్తున్నారు. చిన్న వర్షాల జల్లులకే రెండు మూడు చెట్లు కింద నేలపడ్డప్పటికీ వాటిని తొలగించకపోవడం, వాటి ప్రాంతంలో ఇతర మొక్కలను నాటిక పోవడం మండల అధికారులకు ఏ పాటిచిత్తశుద్ధి ఉందో ఇట్టే అర్థమవుతుందని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు.అధికారుల ఇప్పటికైనా ప్రమాదాలు జరగకుండా, ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని కార్యాలయాల మధ్య చిన్న వర్షపు నీటికి గుంతల మారుతున్న గుంతను పూడ్చి వేసేందుకు నిధులు మంజూరు చేసి, ప్రమాదాలు జరగకుండా, సీజనల్ వ్యాధుల బారిన గురికాకుండా ఉండేందుకై వెంటనే చర్యలు చేపట్టాలని స్థానిక మహిళలు, కార్యాలయాలకు వచ్చి పోయే లబ్ధిదారులు కోరుతున్నారు.

# పేరువంచ ఉపాధ్యాయురాలి అక్రమ సస్పెన్షన్ ను ఖండిస్తున్నాం.

## టియస్ యుటిఎఫ్ , వికారాబాద్ జిల్లా కమిటీ



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
ఖమ్మం జిల్లా కల్లూరు మండలం, పేరువంచ హైస్కూల్ ఆంగ్ల ఉపాధ్యాయురాలు డి.శిరీష పై విధించిన అక్రమ సస్పెన్షన్ ను రద్దుచేసి వెంటనే విధుల్లోకి తీసుకోవాలని టీఎస్ యుటిఎఫ్ వికారాబాద్ జిల్లా కమిటీ అధ్యక్షులుసి హెచ్ వెంకటరత్నం ఏ.రాములు విద్యాశాఖ ఉన్నత అధికారులను,ఖమ్మం డి ఇ ఓ లను డిమాండ్ చేశారు. విద్యార్థులు క్రమశిక్షణారాహిత్యంగా పాఠశాలకు వస్తున్నారని, పెరిగిన వికృత ఆకారాల జుట్టు ,రకరకాల వేషధారణతో పాఠశాలకు హాజరవుతున్నారు. అనేకసార్లు విద్యార్థులను హెచ్చరించినప్పటి, తల్లిదండ్రులకు తెలియజేసినప్పటికీ మార్పులేని పరిస్థితుల్లో గత్యంతరం లేక క్రమశిక్షణలో భాగంగా విద్యార్థులను సంస్కరించాలనే ఉద్దేశంతో జుట్టు కత్తిరించే ప్రయత్నం చేశారు. తల్లిదండ్రులకు సర్ది చెప్పడం జరిగింది. కానీ సోషల్ మీడియా ఇతర మీడియాలలో ఈ వార్త వ్యాప్తి చెందడం వల్ల సస్పెన్షన్ ఆర్డర్ ఇవ్వడం సరైనది కాదు. ఇటువంటి చర్య పిల్లల క్రమశిక్షణ, విద్యాభివృద్ధిని కోరుకునే ఉపాధ్యాయుల మనోస్థైర్యాన్ని దెబ్బతీయడంతో పాటు, క్రమశిక్షణ లేని విద్యార్థులకు ఊతం ఇచ్చినట్లు అవుతుంది. శిరీష 23 సంవత్సరాల ఉపాధ్యాయ వృత్తిలో అనేక సేవలు అందించారు. ఇంగ్లీషు డిఆర్పీ గా విశిష్ట సేవలందించి విద్యారంగానికి జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఎనలేని కృషి చేసారు. ఖమ్మం డీఇ ఓ ఎటువంటి ఎంక్వైరీ చేయలేదు. ఎవరూ ఫిర్యాదు చేయనప్పటికీ సస్పెన్షన్ విధించడాన్ని టీఎస్ యుటిఎఫ్ వికారాబాద్ జిల్లా కమిటీ, ఖండిస్తున్నది. ఏదైనా పొరపాటు జరిగితే ముందుగా షోకాజ్ నోటీస్ ఇచ్చి, విచారణ జరిపి సదరు ఉపాధ్యాయరాలు ఇచ్చిన వివరణతో సంతృప్తి చెందకపోతే చర్య తీసుకోవాలి. ఎటువంటి వివరణ తీసుకోకుండా సస్పెండ్ చేయడం పట్ల ఉపాధ్యాయలోకం ఆగ్రహంతో ఉన్నారు. సస్పెన్షన్ ఎత్తివేసి వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## భీంగల్ లో సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన ఎస్సై, హరిబాబు



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం లో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, ప్రైవేట్ జూనియర్ కళాశాలలో, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు, మహిళలకు, భీమ్గల్ మండల ఎస్సై,హరిబాబు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా భీంగల్ ఎస్సై హరిబాబు మాట్లాడుతూ గ్రామాలలో గాని, మండల కేంద్రాల్లో గాని, ఎవరైనా సరే సైబర్ నేరాల పై మోసపోవద్దని ఎస్సై సూచించారు. ఎవరైనా పోకిరిలు విద్యార్థినిలను, మహిళలను వేధిస్తే 100కు గాని, షీ. టీం .సభ్యులకు గానీ, పోలీసులకు గాని సమాచారం అందిస్తే వెంటనే పోకిరిలను పట్టుకొని కఠినంగా శిక్షిస్తామని, మహిళలను, విద్యార్థినీలను రక్షిస్తామని ఎస్సై పేర్కొన్నారు. మహిళల రక్షణకై కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో చట్టాలను అమలు చేసిందని వాటిని మహిళలు, విద్యార్థినిలు ఉపయోగించుకోవాలని ఎస్ఐ అంతే కాకుండా ఇటీవల తమకు లక్ష రూపాయలు లాటరీ పలిగిందని, లేదా కోటి రూపాయలు మీకు జమవుతాయని, వివిధ రకాల మెసేజ్లు పెట్టి, ఫోన్ చేసి తమ బ్యాంకు ఖాతా నంబర్ల యొక్క ఓటిపిని అడిగితే తెలియ చేయవద్దని ఎస్సై విద్యార్థినీలకు, విద్యార్థులకు, మహిళలకు వివరించారు. ఒకవేళ ఓ.టి.పి. చెబితే బ్యాంక్ ఖాతాలో ఉన్న డబ్బులు మాయమవుతాయని, బ్యాంకు ఖాతా నంబర్ల ఓటిపి ఎవరు అడిగినా చెప్పవద్దని, అలాంటి వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు అందిస్తే, వెంటనే సైబర్ నేరాస్తుల పట్ల మోసపోకుండా చర్యలు చేపడుతామని భీమ్గల్ ఎస్సై, హరిప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకుల బృందం, ప్రిన్సిపాల్ లు, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థిని, విద్యార్థులు, పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఊర పండుగలో అమ్మవారికి ఎమ్మెల్యే ధన్ పాల్ ప్రత్యేక పూజలు





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ఇందూరు నగరంలోని ఊర పండుగ సందర్భంగా నగర అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండి ప్రజలు ఎటువంటి రోగాల బారిన పడకుండా ఉండాలని ఆకాంక్షించారు. గ్రామ దేవతలు నగర ప్రజలను చల్లగా చూడాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ సభ్యుడు రాయల చంద్రశేఖర్ పోరాట జీవితం ఆదర్శం సంస్మరణ సభలో వక్తలు




అక్షర విజేత ఖమ్మం టౌన్ :-

ఆదివారంనాడు ఖమ్మం నగరంలో ఎస్ ఆర్ గార్డెన్లో నిర్వహించిన రాయల్ చంద్రశేఖర్ సంస్కరణ సభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు మాట్లాడుతూ- చలాకీగా చురుకుగా భౌతిక స్థితిలో ఉన్న చంద్రశేఖర్ అకాల మరణం సమాజానికి తీరని లోటుని అన్నారు.

సామాజిక శక్తులకు పురోగమి వాదులకు కమ్యూనిస్టులకు విప్లవాదులకు జీవితం చాలా అమూల్యమైనది విలువైనదని అలాంటి విలువైన జీవితాన్ని చివరివరకు ప్రజలకు అంకితం చేసినవాడు కామ్రేడ్ రాయల్ చంద్రశేఖర్ అని ఆయన కొనియాడరు దేశంలో రాజ్యాంగం, ప్రజాస్వామ్యక విలువలు ధ్వంసం అవుతున్న ఈ సమయంలో చంద్రశేఖర్ లాంటి పోరాట యోధులు అవసరమున ది ఈ సమయంలో చంద్రశేఖర్ మృతి చెందటం విచారకరమని ఆయన అన్నారు .ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా ఎన్ని కష్టానష్టాలు ఎదురైనా వాటిని ఎదుర్కొని నిలబడాలే తప్ప క్షణకావేశాలకు గురికావడం అంగీకరించరానిదని ఆయన గుర్తు చేశారు చంద్రశేఖర్ జీవితాంతం పేద రైతులు గిరిజనులు ఆదివాసీల కోసం అనేక రైతాంగ ఉద్యమాలకు నాయకత్వం వహించారని లక్షలాది ఎకరాలా పోడు భూముల పోరాటానికి నాయకత్వహించిన మహనీయుడని కొనియాడారు. రాయల్ చంద్రశేఖర్ మంచి మృగ్యసభవి విశాల హృదయం కలవాలని జీవితాంతం సిద్ధాంతానికి ఆచరణకు కట్టుబడి క్రమశిక్షణతో జీవితాన్నే లో నిలబడ్డారని. అతివాద మితవాద అవకాశావాదాలకు తావివ్వకుండా ప్రజా పంథ మార్గంలో దృఢంగా నిలబడిన మంచి కమ్యూనిస్టుని ఆయన అన్నారు. అయనది ఐదు దశాబ్దాల విప్లవ జీవితం ఎనో అటుపోట్ల మధ్య సిద్ధంత వైరుద్యాల మధ్య రాటు తేలిన మనిషే అతడు. ఎనో నిర్భంధాలను బెదిరింపులనూ, ఎన్ కౌటర్లనూ, జైళ్ళనూ దిక్కరించి ఉద్యమ జెండాను తమ భుజన మోసినడూ, చంద్రశేఖర్ ఉద్యమ బాట నర్లేరు మీద నడకలా సాగలేదు అనేక సాధక బాధకాల మధ్య సాగింది. ముఖ్యంగా ప్రజా ప్రతిఘటన పోరాటాలు నిర్వహిచాడు. . అచరణియమైనది. అనుసరణియమైనది. పార్టీకి కట్టుబడి, నిబద్ధతగా పనిచేయడం అమోఘమైనది. రాజకీయంగా, సిదంతాపరంగా సరైన ప్రజాపంథా కోసం నిలబడ తిరు అచరణిఎమైనది. యాభై ఏళ్ళపాటు ఎన్నో అటుపోట్లనూ, దాడులనూ, విమర్శలనూ, వేధింపులనూ, ఎదుర్కొని, తట్టుకొని ధైర్యంగా నిలబడిన కామ్రేడ్..రాయల చంద్రశేఖర్ ఆశయాలను ప్రతి కార్యకర్త కొనసాగించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు లు చంద్రశేఖర్ చిత్రపటానికి పూలు వేసి నివాళు లర్పించి ప్రసంగిస్తూ ప్రజల తరపున పోరాడిన చంద్రశేఖర్ ధన్యడు ఆయన ఆశయ బాటను ఆయన మిత్రులుగా సహచరులుగా అందరూ ముందుకు తీసుకెళ్ళు ఎందుకు సహకరించాలని మంచి సమాజాన్ని ఆశించటం నిజమైన నివాళి అని వారన్నారు ప్రజల కోసం పనిచేస్తున్న ధర్నాజీ చంద్రశేఖర్కు శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబానికి సంతాపాన్ని ప్రకటించారు

అనంతరం మాస్ లైన్ కేంద్ర కమిటీ సభ్యులు కేజీ రామచందర్ కె రంగయ్య అరుణోదయ సంస్కృతి సమైక్య నాయకురాలు విమల న్యూడెమోక్రసీ ఏపీ రాష్ట్ర నాయకులు పోలారి, ధర్మాల సురేష్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు చంద్రన్న గుమ్మడి నరసయ్య చంద్ర ఆరుణ ప్రభాకర్ వి కృష్ణ సిఎల్పి రాష్ట్ర బాధ్యులు లక్ష్మణ్ శ్రీమన్నారాయణ గోకినపల్లి వెంకటేశ్వర్లు తదితరులు ప్రసంగిస్తూ నివాళులర్పించారు.ఈ సభకు జాతీయ కార్యవర్గ సభ్యురాలు కే రమ అధ్యక్షత వహించగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ఎల్ పద్మ అన్వేష్ గుర్రం ఆచ్చయ్య వి మనోహర్ రాజు ఆవుల వెంకటేశ్వర్లు ముద్ద బిక్షం కల్పన నాయని రాజు జి రామయ్య సివై పుల్లయ్య ఆవుల అశోక్ బందెల వెంకయ్య శివలింగం తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాలు

### అమీన్పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్



అక్షర విజేత పటాన్చెరు

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ అని అమీన్పూర్ మున్సిపల్ శ్రీ నందారం నరసింహ గౌడ్ అన్నారు. ఆషాడ మాసం పురస్కరించుకొని ఆదివారం మున్సిపల్ పరిధిలో నిర్వహించిన బోనాల పండుగలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మానుకోట జిల్లాలో సంక్షేమ హాస్టళ్ళసమస్యలను పరిష్కరించాలి

**-హాస్టల్‌లో సర్వేలో**

**కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య**





అక్షర విజేత మరిపెడ:-


మహబూబాబాద్ జిల్లామరిపెడ మండలంలో ఉన్న పలు సంక్షేమ హాస్టల్ ల్లో పేర్కపోయిన పలు సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) మహబూబాద్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మరిపెడ పట్టణ కేంద్రంలోని సాంఘిక సంక్షేమ హాస్టల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను తెలుసుకున్నారు. కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా సర్వే నిర్వహించారు. ప్రభుత్వం ప్రకటించిన మెనూ ప్రకారంగా హాస్టల్లోఅమలు కావటం లేదని విద్యార్థులు మా సర్వేలో వెల్లడించినట్లు తెలిపారు. హాస్టల్లో 15 మరుగుదొడ్లు ఉండగా అందులో ఏదీ సక్రమంగా పనిచేయటం లేదని, నిరుపయోగంగా ఉన్నాయని , వాటిని రిపేర్ చేసి వినియోగంలోకి తేవాలని విద్యార్థులు కోరారు.ప్రతి ఆదివారం విద్యార్థికి 150 గ్రాముల చికెను పెట్టవలసింది ఉండగా, కేవలం మూడు ముక్కలు వేసి వార్డెన్లు దులుపుకుంటున్నారని విద్యార్థులు మా దృష్టికి తీసుకొచ్చినట్లు లచ్చయ్య ఆరోపించారు. త్రాగే నీరు, రోజువారీగా వాడే వాటర్ లో శుభ్రంగా లేవని ట్యాంకులలో నాచు పెరిగిపోయిందన్నారు. దీంతోవిద్యార్థులకు దురద, గజ్జి తో ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు తమ దృష్టికి తీసుకువచ్చారు. హాస్టల్ కు ప్రతివారం హెల్త్ క్యాంపులు నిర్వహించాల్సి ఉండగా, ఒక్కసారి కూడా రాలేదని తెలిపారు.అంతేగాక సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల వినోదాలకు, విద్యకు, సంస్కృతి సంప్రదాయాలకు దూరం చేస్తున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్లో గ్రంథాలయాన్ని నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఉన్నప్పటికీ దానిని అమలు చేయడం లేదని లచ్చయ్య తెలిపారు. పిల్లలకు రావలసిన నోటుబుక్స్, బట్టలు, బెడ్ షీట్, ప్లేట్లు, గ్లాసులు, కొత్త విద్యార్థులకు ఇవ్వలేదని వారికి వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చెబుతున్న దానికి విద్యార్థులకు ఇస్తున్న దానికి పొంతనలేదని లేదని విమర్శించారు. విద్యార్థులకు ఇవ్వాల్సిన సభ్యుల బిల్లులు ఇంతవరకు ఇవ్వలేదని, గత సంవత్సరం మొత్తంలో కేవలం 125 రూపాయల సోబిల్లులు ఇచ్చినట్లువిద్యార్థులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సంక్షేమ హాస్టల్లో సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనియెడల విద్యార్థులందరితో ఉద్యమానికి శ్రీకారం చుడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మరిపెడ పట్టణ నాయకులు గంగుల వెంకటేష్, పత్తిపాటి వినయ్, బాప్పంగు వికాస్, తదితరులు పాల్గొన్నారు.

-కెవిపిఎస్ నూతన కమిటీ ఎన్నిక...!

సాంఘిక సంక్షసంక్షేమ హాస్టల్ బాలుర వసతి గృహంలో విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా భూక్య వీరేందర్ నాయక్, ఉపాధ్యక్షులుగా వాంకుడోత్ హరికిషన్, కార్యదర్శిగా జరుపుల గణేష్, సహాయ కార్యదర్శిగా అజ్మీర సంతోష్, కోశాధికారిగా మున్సిపాలిటీ పట్టణానికి చెందిన జాటోత్ జగన్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులుగా 20 మంది ఉన్నారు.



విజేత
సోమవారం జులై 29,2024
హైదరాబాద్


అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION



# ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర...

అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: రేగొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చిట్యాల మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యల సమావేశంలో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ..

ఈ కార్యక్రమంలో గండ్ర మాట్లాడుతూ..

బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు 24 గంటలు అందుబాటులో ఉంటా..

మీకు కష్టం వస్తే క్షణాల్లో మీ ముందు ఉంటానని కార్యకర్తలకు ధైర్యాన్ని ఇచ్చారు

మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మన వెంటే ఉంటూ మనకి వెన్ను పోటు పొడిచారు బిఆర్ఎస్ పార్టీని రెండు వర్గాలుగా చేసి పార్టీని బలహీన పడేలా చేసి అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఓటమికి కారకులైనారు.

కేసీఆర్ మాట ఇచ్చారు, భూపాలపల్లి నియోజకవర్గంలో వేరే ఏ వ్యక్తి జోక్యం చేసుకోడు,అటు వైపు కూడా రాడు అని నాకు హామీ ఇవ్వడం జరిగింది..బి ఆర్ ఎస్ పార్టీలో ఇకమీదట వర్గాలు,వర్గ విబేధాలు ఉండవని,పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఉంటామని తెలుపుతూ,ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలనీ పిలుపునిచ్చారు.

దేశంలో ఎక్కడా లేని విధంగా మన తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కానీ, అభివృద్ధి విషయంలో ఎక్కడా వెనకడుగు వెయ్యలేదు.

కాంగ్రెస్ పార్టీ 8మంది,బిజెపి పార్టీ నుండి 8మంది ఎంపీలు ఉన్నప్పటికీ కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు కేటాయించిన నిధులు సున్నా.

మాయ మాటలతో,గారడీ విద్యలు చేసి ఏర్పాటు చేసుకున్న ప్రభుత్వం పై ఇంత త్వరగా ప్రజలలో అసంతృప్తి మూటగట్టుకుంటది అని ఎవరూ అనుకోలేదు.అదే విధంగా వారి ప్రభుత్వం పైనే కాదు స్థానిక నాయకత్వంపై కూడా ఇంత వ్యతిరేకత 8 నెలల కాలంలోనే వచ్చిందిఛలో మేడిగడ్డ కార్యక్రమం అయిపోయిన వెంటనే అధికార పార్టీకి రైతులు గుర్తుకువస్తారు. %హవీణ% ప్రాజెక్ట్ కు నీటిని విడుదల చేస్తారుఅందుకే ప్రతిపక్షంలో మనం కలిసి కట్టుగా ఒక్క తాటి పై ఉండి, అధికార ప్రభుత్వం మర్చిపోతున్న ప్రజల సమస్యలపై పోరాడి వారికి ఒక్క కనువిప్పు కలిగించి ప్రజలకు న్యాయం చేయడం



కొరకు కృషి చేద్దామని అన్నారు

నేను పరకాల,భూపాలపల్లి పార్టీ కార్యాలయంను వేదిక చేసుకుని వారంలో 3 రోజులు అక్కడ, ఇక్కడ అందుబాటులో ఉంటానని తెలిపారు.

ఈ సందర్భంగా చిట్యాల మండల కమిటీ ఎన్నిక నిర్వహించారు.త్వరలోనే చిట్యాల మండల బి ఆర్ ఎస్ పార్టీ కమిటీని ప్రకటిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో చిట్యాల మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రాయలంలో జనసేన టీడీపీ కూటమి ఆద్వర్యంలో ఆత్మీయ సమావేశం...

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పులపర్తి రామాంజ నేయులు(అంజి బాబు)...**

**మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు**

అక్షరవిజేత,భీమవరం: పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం శాసన సభ్యులు పులపర్తి.రామాంజనేయులు (అంజిబాబు) మరియు జనసేన పార్టీ ఇంచార్జ్ కొటికలపూడి. గోవిందరావు ఆదేశాల మేరకు రాయలం లో జనసేన టీడీపీ కూటమి మాజీ టిడిపి గ్రామ అధ్యక్షులు మరియు జనసేన నాయకులు గుసిడి.బాల మురళీ కృష్ణ ( సూరిబాబు) మరియు జనసేన టౌన్ సెక్రెటరీ పత్తి హరివర్ధన్ మరియు టిడిపి మాజీ సర్పంచ్ రాయలం గ్రామం ఇంచార్జ్ కోళ్ల రామచం ద్రరావు (అబ్బులు) ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశ సభ ఘనంగా నిర్వహించారు అనంతరం ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే అంజిబాబు కు మాజీ టిడిపి గ్రామ అధ్యక్షులు మరియు జనసేన నాయకులు గుసిడి బాలమురళీ కృష్ణ (సూరిబాబు) పుష్ప గుచ్చం ఇచ్చి ఘన స్వాగతం పలికారు అనంతరం ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించిన మాజీ టిడిపి గ్రామ అధ్యక్షులు మరియు జనసేన నాయకులు బాల మురళీ కృష్ణ( సూరిబాబు) మరియు అతని కుటుంబ సభ్యులకు అభినందనలు తెలియజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి అనేది టిడిపి హయాంలోనే జరిగింది భీమవరం నియోజవర్గ అభివృద్దే ధ్యేయంగా పదేళ్ల పాలన చేశామని, కూటమి ప్రభుత్వంలో జనసేన పార్టీ తరపున ఎమ్మెల్యేగా మరోసారి భీమవరాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ సమావేశంలో రాయలం గ్రామ జనసేన





టిడిపి నాయకులు కార్యకర్తలు జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు .

# అక్రిడేషన్ ఉంటేనే విలేకరులు అనే భావంతో తోటి విలేకరులను అవమాన పాలు చేస్తూనరు

అక్షర విజేతపెబ్బేర్

అక్కడేషన్ ఉన్నతామే నిజమైన విలేకరులమని భావం ఉన్న వారికి ఇది కనువిప్పు కావాలి..

ఆర్టికల్ 19 %ూా%(1) ప్రకారం ప్రతి ఒక్కరికీ భావ స్వేచ్ఛ ప్రకటన హక్కుంది..

అధికారులరా.పోలీసులారా

తోటి విలేకరులారా..!!తెలుసుకొండి..

అక్రిడేషన్ లేకపోతే విలేకరి కానప్పుడు. మరి కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన %=చీ×/వీజూ% పబ్లిషింగ్ సర్టిఫికెట్స్ కి విలువ లేదా..?? వారు సంపాదకులు కారా.అక్రిడేషన్ కన్నా కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన కే విలువ ఎక్కువ. తెలుసుకోండి, కాదని మీరైనా గ్యారంటీ ఇస్తారా..??

అక్రిడేషన్ కార్డులు ప్రభుత్వ రాయితీలకు మాత్రమే ఉపయోగ పడుతుంది. అక్రిడేషన్లు బ్రహ్మ పదార్థమైనట్లు, అవి ఉంటేనే జర్నలిస్టులు అనే సంప్రదాయం ఏదైతో ఉందో అది మనిషి యొక్క ప్రాథమిక విధులను భంగం కలిగించడమే అవుతుంది.ప్రభుత్వమైనా, ప్రభుత్వ అధికారులైన, సంస్థలైనా, ఆయా సంస్థల్లో పనిచేసే వారెవరైనా అక్రిడేషన్ లేదని రిపోర్టర్లను/జర్నలిస్టులను అడ్డుకుంటే, అలాంటి వారి పై న్యాయస్థానాల ద్వారా చట్ట పరమైన చర్యలు తీసుకోవచ్చు.

ఈ రోజు అక్రిడేషన్ ఉంటేనే నిజమైన రిపోర్టర్ లేకపోతే నకిలీ రిపోర్టర్ అని పోలీసులను, ప్రజలను ప్రక్క తోవ పట్టించి అక్రిడియేషన్స్ లేని తోటి రిపోర్టర్స్ ని కించపరిచే విధంగా మాట్లాడడం విరుద్ధం.ఇది తెలుసాఅక్రిడియేషన్స్ ఉన్న విలేకరులారా...అక్రిడియేషన్స్ లేకపోతే రిపోర్టర్స్ కాదని ఎక్కడైనా.. ఏమైనా రూల్ రాసి పెట్టి ఉందాఉంటే కొంచెం చూపించండి. %×చీణ×ూచీ జూచీూ×ఖు×ూచీ% లో %ఖీూఖ=ూన జూూాజు% కు ఉన్న నియమ, నిబంధనలు ఎప్పుడైనా చదివారా

%ూ=×చీ వీజుణ×ూ, జుూజుజు=ూచీ×జ వీజుణ×ూ% లకు ఆయా జిల్లాల్లోని జిల్లా కలెక్టర్, %ఇూ=ూ% లు ప్రభుత్వ నిబంధనలకు లోబడి అక్రిడేషన్లు జారిచేస్తారు. సంస్థలో పని చేసే రిపోర్టర్లందరికి అక్రిడేషన్లు ఇవ్వరు. మరి అక్రిడియేషన్స్ లేని వారందరు రిపోర్టర్స్ కారా.ఆయా జిల్లా కలెక్టర్లు, %ఇూ=ూ% లకు %=చీ×% పబ్లిషింగ్ యక్ట్ రూల్స్ వారికి తెలియవు అని మీ అభిప్రాయం. వారికి లేని అభ్యంతరాలు మీకెందుకు. నకిలీ రిపోర్టర్స్ అని నెత్తి, నోరు కొట్టు కుంటున్నారు. రిపోర్టర్లకి సంస్థ గుర్తింపు కార్డ్ ఉండగా నకిలీ అని ఎలా అంటారు

రిపోర్టర్లకు వుండవలసింది ఆ సంస్థ జారి చేసిన ఐడి కార్డు.అక్రిడేషన్ కొలమానం కాదు. అది కేవలం ప్రభుత్వ రాయతీలకు మాత్రమే..మావి పత్రికలు, ఛానెల్స్ కానప్పుడు గవర్నమెంట్ ఎందుకు రిజిస్ట్రేషన్స్ చేస్తున్నారు వారికి లేని బాధ మీకెందుకు అసలు అక్రిడియేషన్ అంటే ఏంటో,సంస్థ గుర్తింపు కార్డ్ అంటే ఏంటో ముందు తెలుసుకోండి.

అయాఈ ముఖ్య విషయాలు తెలుసుకోండి.

ఒక సంస్థ కొన్ని లక్షల పెట్టి ఛానల్ లేదా పత్రిక స్థాపించి, ప్రభుత్వం చేత పర్మిషన్స్ తీసుకొని, పూర్తి అవగాహనతో ఉన్న రిపోర్టర్స్ ని నియమించుకొని, సంస్థ ఐడి కార్డ్ మరియు లోగో ఇచ్చి న్యూస్ కొరకు పంపిస్తే నకిలీ రిపోర్టర్స్ అని ఎలా చెప్పగలరు.గమనించండి.ఒక ఛానల్ లో ఒక జిల్లాలో 100 మంది రిపోర్టర్లు పనిచేస్తారు. అయితే ఆయా జిల్లాల కలెక్టర్లు, ప్రభుత్వ నియమ, నిబంధనలకు లోబడి కొందరికి మాత్రమే అక్రెడిటషన్ కార్డులను మంజూరు చేస్తారు.



ఆలాంటప్పుడు మిగిలిన వారు రిపోర్టర్స్ కాదా, వారందరు నకిలీలాముఖ్యంగా చెప్పవల్సింది ఏంటి అంటే అక్రిడేషన్ ఎప్పటికీ జర్నలిస్టుకు ప్రామాణికం కాదు అతను రాసే వార్తలే ప్రామాణికం, వార్తలో సత్తా ఉండాలి.ఇక మీ కలానికి/కెమెరాకి పదును పెట్టండి కత్తిలా మార్చండి. జర్నలిజం అంటే మక్కువ ఉన్నవారికి, జర్నలిజంలోకి రావాలనుకునే వారికి.. అక్రిడేషన్ కార్డు జీవితం కాదు, జాబ్ కార్డ్ కాదు. మీరు రాబట్టిన సమాచారాన్ని, నిజాన్ని నిర్భయంగా ప్రజల ముందు పెట్టే ప్రతి ఒక్కడు జర్నలిస్టే.. అక్రిడేషన్ కార్డు ద్వారా సమావేశాలకి వెళితేనే మీకు సమాచారం అందుతుందా.. లేకపోతే మీకు అందదాఅక్రిడేషన్ లేదు అని అవమానించిన వారికి.. ప్రతి జర్నలిస్టు ఆదిశక్తి లా ఉగ్రరూపం దాల్చి మీ జర్నలిజాన్ని చూపించండి జైహింద్

జై జర్నలిజంజై జై జర్నలిజం

వాట్సప్ వాల్ నుంచి సేకరణ

# కన్న కొడుకే కాలయముడై.. కన్నతల్లిని కడతేర్చాడు



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: కన్న కొడుకే కాలయముడై..కన్నతల్లిని కడతేర్చిన సంఘటన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం కొర్కిశాల గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ బి అశోక్, గ్రామస్తుల కథనం ప్రకారం మండలంలోని కొర్కిశాల గ్రామానికి చెందిన అప్పం సమ్మక్క (59) రాజా ఐలయ్య దంపతులకు ముగ్గురు కుమారుల సంతానం కలరు. తల్లిదండ్రులు ముగ్గురు కుమారులకు వివాహం జరిపించారు. మృతురాలి భర్త రాజా ఐలయ్య 6 నెలల క్రితం మరణించాడు. కాగా పెద్ద కుమారుడైన రాజ్ కుమార్ (37) కు గత 6 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. 6 నెలలకే కుటుంబ కలహాలతో రాజ్ కుమార్ భార్యతో విడాకులు తీసుకున్నాడు. అప్పటినుండి తన తల్లితోనే ఉంటూ..తన తల్లిదండ్రుల నుంచి వచ్చిన వ్యవసాయ భూమిని సాగు చేసుకుంటూ జీవనాన్ని గడుపుతున్నాడు. అయితే గత కొంతకాలంగా రాజకుమార్ సరిగా పనిచేయకుండా జులాయిగా తిరుగుతున్న క్రమంలో..మృతురాలు సరిగా అన్నం వండని కారణంగా..నిందితుడు రాజకుమార్ తల్లి నీ ఇష్టం వచ్చినట్లు చేతితో, కర్రలతో ఏది దొరికితే దాంతో ఇష్టం వచ్చినట్లు కొట్టేవాడు. ఈ చిత్రహింసలను భరించలేని మృతురాలు..చుట్టుప్రక్కల వారి ఇండ్లలో తలదాచుకునేది. అదేవిధంగా ఈనెల 26న సాయంత్రం 4 గంటల సమయంలో మృతురాలు తన ఇంటి ముందు ఉన్న బల్ల మీద పడుకొని ఉండగా..అన్నం పెట్టలేదని లోకల్ బండతో మృతురాలి తలమీద గట్టిగా కొట్టడంతో..తలకు బలమైన దెబ్బలు తగిలాయి. చుట్టు ప్రక్కల వారు గమనించి 108 కు ఫోన్ చేయగా..చికిత్స నిమిత్తం ఆమెను వరంగల్ లోని ఎంజీఎం కు తరలించగా..వైద్యం చేస్తున్న క్రమంలో పరిస్థితి విషమించడంతో.. కుటుంబ సభ్యులు హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతున్న అప్పం సమ్మక్క ఈనెల 27న రాత్రి సుమారు 10:30 గంటలకు మరణించినట్లు వైద్యులు నిర్ధారించారని, మృతురాలి రెండవ కుమారుడు అప్పం అశోక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి అశోక్ తెలిపారు.

# ఘనంగా భవాని మాత అమ్మవారికి బోనాలు...





అక్షర విజేత,పెద్ద శంకరంపేట్ : పెద్ద శంకరంపేట లోని ఆషాడ మాసం పురస్కరించుకొని భవాని మాత అమ్మవారికి ఆదివారం సాయంత్రం అంగరంగ వైభవంగా బోనాలు సమర్పించారు. భాజా భజంత్రీలతో మహిళలు బోనాలు ఎత్తుకొని భవాని మాత అమ్మవారి దేవాలయానికి చేరుకొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఆలయంలో ఉదయం నుండి వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణ పురవీధుల గుండా ఊరేగింపుతో అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ధర్మకర్తలు ఆర్ ఎన్ సంతోష్ కుమార్.అరుణ్ శ్రీనివాస్. శివకుమార్. విశ్వనాథం. సుభాష్ ,అశోక్ ఆనంద్, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఎస్ సి వి ఎన్ ఫౌండేషన్.



అక్షర విజేత, కొండమల్లేపల్లి. కొండమల్లేపల్లిమండల పరిధిలోని కొత్తబావి గ్రామానికి చెందిన దోమలి పద్మ ఇటీవల మృతి చెందడంతో ఆమె ముగ్గురు పిల్లలు అనాధలుగా మారారు. విషయం తెలుసుకున్న నల్గొండ జిల్లాకు చెందిన ఎస్ సి వి ఎన్ ఫౌండేషన్ నిర్వాహకులు ఆదివారం కొత్తబావి గ్రామంలోని వారి ఇంటికి వెళ్లి 13 వేల రూపాయలు ,25 కేజీల బియ్యం ఆర్థిక సహాయంగా అందజేశారు. తల్లిదండ్రులు ఇద్దరు చనిపోవడం బాధాకరమని కుటుంబానికి చేయూతగా ప్రతి ఒక్కరు ఉండాలని ఫౌండేషన్ నిర్వాహకులు చైర్మన్ రాకేష్ గౌడ్ అన్నారు .ఈ కార్యక్రమంలో దిలీప్ శంకర్, నజీర్, నాగరాజు , నగేష్, జగదీష్ ,ఏరుకొండ రాము ,నిరంజన్, వెంకటయ్య ,తదితరులు పాల్గొన్నారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

విజేత
సోమవారం జూలై 29,2024
హైదరాబాద్

## శ్రీశైలంలో శ్రావణమాస ఏర్పాట్లపై సమీక్ష





అక్షరవిజేత, శ్రీశైలం : శ్రీశైల దేవస్థానం శ్రావణమాసోత్సవాలలో భక్తులకు కల్పించనున్న సౌకర్యాలను ఆదివారం కార్యనిర్వాహణాధికారి సమీక్షించారు. ఈ సందర్భంగా కార్యనిర్వాహణాధికారి డి. పెద్దిరాజు మాట్లాడుతూ ఆగస్టు 5వ తేదీ నుంచి సెప్టెంబరు 4వ తేదీ ఉదయం వరకు నిర్వహించబడే శ్రావణమాసోత్సవాలలో భక్తులు అధికసంఖ్యలో క్షేత్రాన్ని సందర్శిస్తారు ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల నుంచేకాకుండా కర్ణాటక, మహారాష్ట్ర మరియు పలు ఉత్తరాది రాష్ట్రాల నుంచి కూడా భక్తులు ఈ మాసంలో క్షేత్రాన్ని దర్శించే అవకాశం ఉందన్నారు.భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని శ్రావణమాసోత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు నిర్వహించటం జరిగింది.భక్తులకు వసతి, దర్శనం ఏర్పాట్లు, అన్నప్రసాద వితరణ, పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ శ్రావణమాసంలో రెండవ మరియు నాల్గవ శుక్రవారాలలో ఉచితంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు లోకకల్యాణం కోసం శ్రావణమాసమంతా అఖండ శివనామ భజనలు ఉంటాయని ఈవో.పెద్దిరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానార్చకులు, అన్ని విభాగాల యూనిట్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, పర్యవేక్షకులు పాల్గొన్నారు.

## పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర..



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: చిట్యాల మండలం,జూకల్ గ్రామంలోని ఫంక్షన్ హాల్ నందు జరిగిన దూత్ పల్లి గ్రామ మాజీ సర్పంచి పులి వెంకటేష్ కుమారుడు శ్రీకాంత్ – అశ్విని గార్ల కుమారుడు చి?? శ్రీయాన్స్ ఆదిత్య మొదటి పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్ని చిన్నారి శ్రీయాన్స్ ను ఆశీర్వదించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి..
వారి వెంట చిట్యాల మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## బారాసా పార్టీ యువ నాయకుడి కుమార్తె ఆవని జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి



అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి
ఆదివారం నాడు హత్నూర మండలం, సికింద్లాపూర్ గ్రామానికి చెందిన బారాసా పార్టీ యువ నాయకుడు బచ్చుంగారి మధుకర్ రెడ్డి కుమార్తె ఆవని జన్మదిన వేడుకల్లో నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఆమె చిన్నారి తొ కేక్ కట్ చేయించి తినిపించారు. ఎమ్మెల్యే చిన్నారి ఆవణిని ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తొ పాటు ఆ గ్రామ మాజీ సర్పంచులు మాణిక్ రెడ్డి, మైనేని శ్రీకాంత్, గ్రామ ఉపసర్పంచ్ యాదగిరి,మండల సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, మైనేని వీరేందర్, ఎల్చేల మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## వీరుపాక్ష పరిశ్రమ యజమానిపై చర్యలు తీసుకోవాలి

### -యాజమాన్యంనిర్లక్ష్యం వల్లనే ప్రమాదం, గాయపడిన కార్మికులను అన్ని రకాలుగా ఆదుకోవాలి

### -సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య



అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి: సంగారెడ్డి జిల్లాలోని పాశ మైలారం గ్రామ శివారులోని వీరుపాక్ష పరిశ్రమలో ప్రమాదం జరిగి ముగ్గురు కార్మికులు గాయపడ్డారని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు కే రాజయ్య అన్నారు. ఈ ప్రమాదం జరగడానికి పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్యం వలనే ఈ ప్రమాదం జరిగిందని, అందుకే పరిశ్రమ యజమానిపై కేసు నమోదు చేయాలని, ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా రాజయ్య డిమాండ్ చేశారు. అలాగే గాయపడిన కార్మికులకు అన్ని రకాల వైద్య సౌకర్యం అందించాలని ఆయన తెలిపారు . అన్ని రకాలుగా కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని ఆయన తెలిపారు. విరూపాక్ష పరిశ్రమలో ప్రమాదం జరగకుండా తగిన చర్యలు తీసుకోవడంలో యజమన్యం విఫలమైందని అన్నారు, అనుభవం ఉన్న కార్మికులను పనిలో పెట్టుకోక పోవడం ద్వారా ప్రమాదం జరిగిందని అన్నారు. ప్రమాదాలు జరిగిన పరిశ్రమల యజమానుల పైన చర్యలు తీసుకోకపోవడం వలన ఇటువంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయని ఆయన అన్నారు. కార్మికులకు న్యాయం జరగకపోతే పరిశ్రమ వద్ద ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు శాంత కుమార్, వి ఎస్.రాజు, జైపాల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల్లో బీజేపీ గెలుపుకు కృషి చేయాలి



అక్షర విజేత కొండపాక రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు పెద్ద ఎత్తున విజయం సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీజేపీ జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు తిరుమల రావు, కుడిక్యాల రాములు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కుకునూర్ పల్లి మండలం కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు అనుముల సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి కార్యవర్గ సమావేశానికి వారు ముఖ్య అథితిలుగా హజరై మాట్లాడుతూ 6 గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ..ఇప్పటివరకు హామీలు అమలు చేయలేదని, మోసపూరిత వాగ్దానాలు చేసి ప్రజలను మభ్యపెడుతుందని ఆరోపించారు. అనంతరం ఈ సమావేశంలో మల్లన్న సాగర్ అండర్ గ్రౌండ్ కెనాల్ లకుడారం వద్ద చుట్టూ ఉన్న చెరువులకు నీరు అందేలా పంపు హౌస్ ఏర్పాటు చేయాలి అని మల్లన్న సాగర్ కాలువ గురించి భూమి ఇచ్చిన రైతులకు వెంటనే నష్ట పరిహారం చెల్లించాలి అని , మండలంలో నేలకోన్న సమస్యల పై పోరాటం చేయాలని తీర్మానం చేశారు.ఈ కార్యక్రమం లో బిజేపి నాయకులు దాసరి స్వామి , సదానంద గౌడ్ , సంతోష్ రెడ్డి , గౌరారం క్రిష్ణ , నవీన్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు

## కోకట్ గ్రామపంచాయతీ లోడాక్టర్ పి,స్పందన రెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరం






అక్షరా విజేత,తాండూరు : తాండూరు పట్టణం శ్రీ మహాలక్ష్మి హాస్పిటల్ డాక్టర్, పి. స్పందన రెడ్డి ఎంబిబిఎస్. ఎంఎస్. కంటి వైద్య నిపుణులు డాక్టర్, పి. ఆనంద్ గోపాల్ రెడ్డి, ఎంబిబిఎస్, ఎండి, జనరల్ ఫిజీషియన్ ఆధ్వర్యంలో ఆదివారం యాలాల మండలం కోకట్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ పెద్దల సహకారంతో గ్రామ ప్రజలకు ఉచిత కంటి పరీక్షలు డాక్టర్, పి. స్పందన రెడ్డి, గ్రామంలోని ప్రజలకు.కంటి చూపుకు సంబంధించిన కంటి చూపు మందగించడం కంటికి సంబంధించిన సమస్యలను తెలుసుకొని అన్ని రకాల కంటి చూపు పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమం మాజీ సర్పంచ్ కృష్ణ, మాజీ ఉప సర్పంచ్ నరేష్, మాజీ ఎంపిటిసి అనుమప్ప, ఎ,శంకర్, వెంకటప్ప, రామచందర్, శ్రీనివాస్, గోపాల్, మరియు గ్రామ పెద్దల సహకారంతో గ్రామ ప్రజలందరికీ ఉచిత కంటి పరీక్షలు చేయించి ఈ కార్యక్రమం విజయవంతం చేశారు

## 6వ వార్డులో సమస్యలతో కాలనీవాసులు పట్టించుకోని మున్సిపల్ అధికారులు

### బి జి వై ఎమ్ మున్సిపల్ అధ్యక్షుడు గుండాల అంజి యాదవ్



అక్షర విజేత, దేవరకొండ
దేవరకొండ మున్సిపాలిటీలో ఆరవ వార్డులో మురికి కాలువలు లేక మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తూ మురుగు నీరు రోడ్డుపై నిల్వ ఉండి రోడ్డుపై నీరు ఉండడం వలన నడవడానికి కూడా చాలా ఇబ్బందితో రోడ్డు దాటే పరిస్థితి లేక మురుగు నీటిలోనే నడుచుకుంటూ వెళ్తున్నారు మురుగునీరు వలన దుర్వాసనతో దోమలతో కాలనీ ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు వెంటనే మురుగునీరు నిల్వ ఉంచకుండా మురికి కాలువను వెంటనే నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు వాతావరణం మార్పుతో దోమల వలన డెంగ్యూ టైఫాయిడ్ జ్వరం వాంతులు విరోచనాలు ఇలా ఎన్నో రోగాలు రావడం జరుగుతుంది వెంటనే మున్సిపల్ అధికారులు జంగాల కాలనీ మురికి కాలువను నిర్మించాలని కాలనీవాసులు కోరుతున్నారు

## చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



అక్షర విజేత కొండపాక
గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బర్మ కొమురయ్య , కొండపాక మండల అధ్యక్షుడు పల్లె శ్రీనివాస్ లు కోరారు.గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు పరచాలని కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామ అభివృద్ధిలో పారిశుద్ధ్య పనుల్లో రోజంతా పనిచేస్తున్న కార్మికులకు కనీస వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి జనాభా ప్రాతిపదికన కార్మికులను నియమించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం తలపెట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్మికులను కోరారు.

## ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ని సన్మానించిన దివ్యాంగులు



అక్షర విజేత గద్వాల్ టౌన్
గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జోగులాంబ గద్వాల జిల్లా దివ్యాంగుల సేవ సంఘం ఆధ్వర్యంలో గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ని పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సన్మానించినారు.అదేవిదంగా దివ్యాంగులకు కమ్యూనిటీ హాల్ నిర్మించాలని మరియు దివ్యాంగుల పలు సమస్యల పై వినతిపత్రం అందజేశారు దివ్యాంగుల సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు ఈ కార్యక్రమంలోలి జిల్లా దివ్యాంగుల సేవ సంఘం అధ్యక్షులు యం, వి, యం, బాబు చంటి ఉపాధ్యక్షుడు జయంతుడు తదితరులు పాల్గొన్నారు.

# కాసాల, దౌల్తాబాద్, వడ్డెపల్లి గ్రామాలలో ఘనంగా ఆషాడ మాస బోనాలు

**-అమ్మవారి మందిరాలను అంగరంగ వైభవంగా సుందరంగా తీర్చిదిద్దిన నిర్వాహకులు**
**-అమ్మవారికి మేకపోతులతో, పంచబక్షా పరమాన్నాలతో నైవేద్యాలు సమర్పణ**






అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:
హత్నూర మండలం లోని కాసాల్, దౌల్తాబాద్, వడ్డెపల్లి గ్రామాలలో ఆషాడ మాస బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాండ్ మేళాలతో శివసత్తుల నాట్యాల ప్రదర్శనలతొ మహిళలు పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారి మందిరాలను అంగరంగ వైభవంగా, సుందరంగా తీర్చిదిద్దారు. అమ్మవారికి మేకపోతులతొ, పంచబక్షా పరమాన్నాలతో నైవేద్యాలు సమర్పించారు. ఆయా గ్రామాల మహిళలు బోనాలను ఎత్తుకొని ఊరేగింపులో పాల్గొన్నారు. మహిళలు నూతన వస్త్రాలను ధరించి ఆనందోత్సవాల మధ్యన పండుగను ఘనంగా జరుపుకున్నారు. దౌల్తాబాద్,



కాసాల, వడ్డెపల్లి గ్రామాలలో జరిగిన బోనాల పండుగ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బక్క రవి, సందీప్ రెడ్డి, సత్యనారాయణ గౌడ్, సురేష్ గౌడ్, నరసింహారెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, ఎర్ర బాలరాజు మరియు గ్రామ ప్రజలు, మహిళలు, చిన్నపిల్లలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

# చేయి చేయి కలిపి.. మిత్రుని కుటుంబానికి భరోసా కల్పించారు

**-కలిసి చదువుకున్నారు .. కష్టాల్లో అండగా ఉన్నారు.**
**-స్నేహితుని కుటుంబానికి 25000 వేలు, అందజేత**

అక్షర విజేత నర్సింహుల పేట
మండల కేంద్రంలోని లోక్య తండా గ్రామపంచాయతీ శివారు పాండ్య తండాకు చెందిన గుగులోత్ సుదర్శన్ అకాల మరణంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న తమ పదవ తరగతి బ్యాచ్ స్నేహితులు ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి 25000 రూ.వేల రూపాయలు , మృతుడి కుటుంబ సభ్యులకు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా అతని స్నేహితులు మాట్లాడుతూ... చిన్న వయసులో మిత్రుడిని కోల్పోవడం బాధాకరమన్నారు .స్నేహితుని కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని మనోధైర్యాన్ని ఇచ్చారు .ఈ కార్యక్రమంలో దోమల యాదగిరి, గుగులోతు



తిరుపతి, భారీ లక్ష్మీనర్సు, పొన్నం సురేష్, రావుల యాకయ్య, కొండ్రెడ్డి కరుణాకర్ రెడ్డి, కొంపెల్లి నరేష్, ఆకుతోట సతీష్, కొండబత్తిని కిరణ్, నిమ్మల నరేష్, పొన్నం శ్రీకాంత్, భారీరమేష్, శంకర్, జంపయ్య, యాకయ్య,తదితరులు పాల్గొన్నారు.

# వీర శైవ లింగ బలిజ ఊట్కూర్ మండల నూతన కమిటీ ఎన్నిక

అక్షర విజేత /మరికల్/ ధన్వాడ :
నారాయణ పేట జిల్లా ఊట్కూర్ మండలం లింగ బలిజ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు శంకర్ బాబు లింగైక్యం చెందినందుకు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. తర్వాత వీర శైవ లింగ బలిజ నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా వి.ప్రభులింగం అధ్యక్షులు హరికేరి జగదీష్, ప్రధాన కార్యదర్శిగా కోరి పవన్ కుమార్, కోశాధికారి కే.సురేష్ లింగం, ఉపాధ్యక్షులు కోరి బసంత్ కుమార్, కార్యదర్శి ఆవుటి నాగభూషణం, ప్రచార కార్యదర్శి డి.అనిల్, సలహాదారులుగా ఆవుటి బసవరాజ్, అంగడి రాజశేఖర్ ఉట్కూరు మండల యువజన కమిటీని కూడా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా అంగడి సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా విజయ్ కుమార్, కోశాధికారిగా శంకర్, ఉపాధ్యక్షులుగా అనిల్ కుమార్, కార్యదర్శి కే.శంకర్ ప్రచార కార్యదర్శి అనిల్ కుమార్ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ సభ్యులు జీ.శివకుమార్ నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి




లక్కాకుల శివకుమార్ మహబూబ్ నగర్ జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టాల వినోద్ కుమార్ ఉట్కూరు మండల వీర శైవ సమాజం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ పిఆర్టియు మండల శాఖ ఆధ్వర్యంలో పదోన్నతులు పొందిన వారికి అభినందన సభ

అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:
పిఆర్టియు నర్సాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నాడు తెలంగాణ ప్రభుత్వం చేపట్టినటువంటి పదోన్నతులు పొందిన వారికి అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ అభినందన సభలో ముఖ్యఅతిథిగ ఎంఈఓ హాజరయ్యారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. రాబోయే కాలంలో కూడా పిఆర్టి సంఘ పక్షాన ఎన్నో కార్యక్రమాలు చేపట్టి ఉపాధ్యాయులకు సేవలు చేయడంలో ముందు ఉండాలని వారు సూచించారు. నర్సాపూర్ మండలం ఉపాధ్యాయులు పెద్ద మొత్తంలో ప్రమోషన్స్ పొందినటువంటి వారిలో సంఘ బాధ్యులు, లక్ష్మీనారాయణ, చందర్, చిన్న, సత్యనారాయణ, సునీత, సత్యవతి , పెంటయ్య, సబితా, కవిత, సునీత ,శ్రీకాంత్ గౌడ్, రాజిరెడ్డి, శేఖర్, హేమలత, రేగం నాయుడు, వీరిని ఘనంగా నర్సాపూర్ పి ఆర్ టి యు నర్సాపూర్ మండల శాఖ పక్షాన మరియు రాష్ట్ర శాఖ పక్షాన సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీ




రామచంద్ర రెడ్డి గారు, రాష్ట్ర కార్యదర్శి మల్లయ్య, కేజీబీవీ రాష్ట్ర నాయకురాలు స్వరూప రాణి గారు, జిల్లా కార్యదర్శిలు వీరేశం, ప్రసన్నకుమార్, లాలు, సత్యనారాయణ, జేత్య ,రమేష్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్లో సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి ఎమ్మార్పీఎస్ అధికారి జిల్లా అధికార ప్రతినిధి దేవులపల్లి రాజేందర్



అక్షర విజేత నంగునూరు :-
మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇన్చార్జి దేవులపల్లి రాజేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు భూమిగారి రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరవడం జరిగింది వారి చేతుల మీదుగా హలో మాదిగ చలో ఢిల్లీ కరపత్రవిష్కరణ చేయడం జరిగింది. రాజేందర్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో వర్గీకరణ చేస్తానని మాదిగలకు పెద్దన్న పాత్ర వహిస్తానన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు మాట తప్పారని ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి మాదిగలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 6న తలపెట్టిన జంతర్ మంతర్ వంగపల్లి మహాదీక్షను విజయవంతం చేయాలని మాదిగ మాదిగ ఉప కులాలు అధిక సంఖ్యలో హాజరవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి గడ్డం వెంకటేష్. నంగునూరు మండలం ప్రధాన కార్యదర్శి దేవులపల్లి బొక్కల రాజు. నంగునూరు మండల అధికార ప్రతినిధి దేవులపల్లి కృష్ణ. సీనియర్ నాయకులు దేవులపల్లి కనకయ్య. సుంచు తిరుపతి. బెజ్జంకి సంజీవ్. భూమి విజయ్. మద్దూరు మండల కార్యదర్శి చిలుక శోభన్. దేవులపల్లి కరుణాకర్. దేవులపల్లి సాయిలు. తిరుమణి బాల నరసయ్య. తదితరులు పాల్గొన్నారు

# గొల్కూరిగూడా అత్తారింటిలో బోనమెత్తిన సునీతారెడ్డి

**- సునిత రాకతో ఊరంతా సందడి**

అక్షర విజేత,షాబాద్:
చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలంలోని సునితమ్మ అత్తారింటిలో ఆదివారం వైభవంగా బోనాల పండుగ జరిగింది. ఈ పండుగకు ముఖ్య అతిథిగా మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జ్, మాజీ జడ్పి చైర్ పర్సన్ పట్నం సునీతా మహేంధర్ రెడ్డి సొంతింటి నుంచి అమ్మవారికి బోనం ద్వారా నైవేద్యం సమర్పించారు. గ్రామ నాయకులు, ఆడపడుచులు సునితమ్మకు ఘన స్వాగతం పలికారు. సునీతా రావడంతో



బోనాల పండుగకు ప్రత్యేక కల వచ్చిందని గ్రామస్తులు సంబురపడుతూ ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో వివిధ నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఐఐటి లో సీటు సాధించిన విద్యార్థికి ఆర్థిక సాయం అందజేత




అక్షర విజేత పిట్లం.
కామారెడ్డి జిల్లా పిట్లం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జే ఈ ఈ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జమ్ము ఐఐటి లో సీటు సాధించిన పోతరెడ్డిపల్లి తండా కు చెందిన విద్యార్థి మెగావత్ అనిల్ కు సన్మానించి 25000/-ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అనిల్ తండ్రి శంకర్ లయన్స్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో లయన్ సంజీవ్ రెడ్డి, జోన్ చైర్మన్ కిషన్,అధ్యక్షులు కాశిరెడ్డి, కార్యదర్శి వేణుగోపాల్, కోశాధికారి బాలు పాల్గొన్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

SUBSCRIBE ENABLE NOTIFICATION

విజేత
సోమవారం జూలై 29,2024

## అమరవీరుల త్యాగాలు యువతకు స్ఫూర్తి.. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలు నేటి యువత పూర్తిగా తీసుకొని దేశానికి సేవలు అందించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎంట్రన్స్ గేటు వద్ద ఉన్న అమర జవాను స్థూపం వద్ద మాజీ సైనికుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి హాజరయ్యారు. అనంతరం అమర జవాన్ స్తూపం వద్ద పుష్పగుచ్ఛం పెట్టి ఎమ్మెల్యే ఘన నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. కార్గిల్ యుద్ధాన్ని మన దేశం గెలిచి పాతిక సంవత్సరాల అవుతుందని అన్నారు. యుద్ధంలో మన సైనికులు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి పట్టణ కాంగ్రెస్ నేతలు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ తల్లిదండ్రుల దినోత్సవ, ప్రపంచ ప్రకృతి పరిరక్షణ కు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి వెల్లడి




అక్షర విజేత, మోర్తాడ్ : ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం పురస్కరించుకొని, ప్రపంచ తల్లిదండ్రుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బాల్కొండ నియోజక వర్గం ఇన్చార్జ్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ప్రజా నిలయంలో మొక్కలు నాటి ప్రపంచ ప్రకృతి పరిరక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ తల్లిదండ్రుల దినోత్సవం సందర్భంగా తమ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వాలు చేపట్టిన కే.జీ. నుండిపి.జీ వరకు ఉచిత ఉన్నత విద్య అందిస్తుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత స్థాయికి ఎదిగేలా కృషి చేయాలని, తమ కు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు నిత్యం తమ పిల్లలు తల్లిదండ్రులకు పాదాలకు వందనం చేస్తే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని, అంతేగాకుండా సంక్షోభాలు సైతం దూరమవుతాయని ఆయన యువతకు పిలుపునిచ్చారు. ప్రపంచ ప్రకృతి పరిరక్షణ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు పూల మొక్కలు గాని, ఇతరత్రా ఉపయోగపడే మొక్కలు నాటుకొని వాటిని పరిరక్షించడం వల్ల, కాలుష్యం నివారించవచ్చని, స్వచ్ఛమైన గాలిని పిలుస్తూ ఆరోగ్యవంతులుగా ఉంటారని ప్రతి ఒక్కరు ప్రకృతి వనాలు పెంచేందుకు పరిరక్షించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. ప్రపంచ ప్రకృతి పరీ రక్షణ దినోత్సవం, బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని, ప్రపంచ తల్లిదండ్రుల దినోత్సవం పురస్కరించుకొని నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజల తల్లిదండ్రులకు, యువతకు, బోనాల పండుగ నిర్వహించే ప్రజలకు, మహిళలకు, మొక్కలు నాటి ప్రకృతిని రక్షించే ప్రతి ఒక్కరికి బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు

## ప్రతి ఒక్కరూ వనమహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం భీమ్గల్ మున్సిపల్ పరిధిలోగల ఐదవ వార్డు లో కౌన్సిలర్ నరసయ్య తో పాటు పలువురు కౌన్సిలర్లు, మహిళలు వన మహోత్సవ పథకంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బోదిరేనరసయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు తమ ఇంటి ముందు, మా ఇంటి ముందు గల రోడ్ల ముందు మొక్కలను నాటి వాటిని పెద్దవిగా అయ్యేలా సంరక్షించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కన్నె సురేందర్, వార్డు సభ్యుల అధ్యక్షులు నల్లూరు లింబాద్రి, ఈజీఎస్ అధికారి నరసయ్య, మోప్ సిబ్బంది బద్రి జలజ, కవిత, వార్డు కాలనీవాసులు, పాల్గొన్నారు.

# జైపాల్ రెడ్డి విగ్రహావిష్కరణకు బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు



అక్షర విజేత కల్వకుర్తి
కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మండలం చింతలపల్లి గ్రామం కాంగ్రెస్ నాయకులు స్వర్గీయ సూదిని జైపాల్ రెడ్డి వర్ధంతి స్మరణసభ మరియు విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేస్తున్న సందర్భంగా భారీ ఎత్తున బయలుదేరారు ఈ కార్యక్రమనికి గ్రామ అధ్యక్షులు కోప్పు సాయిలు కృష్ణ రెడ్డి యాదయ్య సుదర్శన్ కొప్పు శ్రీశైలం జంగయ్య నరసింహ లక్ష్మయ్య యాదిరెడ్డి గోవర్ధన్ రెడ్డి శేఖర్ రాములు మరియమ్మ సునీత ఆయిల్ శామంత మహిళలు పెద్ద ఎత్తున తరలి



# శ్రీశైలంలో సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం

అక్షరవిజేత,శ్రీశైలం
శ్రీశైలం దేవస్థానం ఆదివారం నిర్వహించిన ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన వేదిక పై మాతృశివానంద కళాక్షేత్రం,వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో వినాయకత్వం, మూషికవాహన, అర్ధనారీశ్వరం, నాగేంద్రహారాయ, ఓం నమశ్శివాయా తదితర గీతాలకు కావ్య, మేధ, వర్ణిక, ప్రణతి, సుదీక్ష, పూర్వి మోక్షిత, చిన్నయి, సహస్ర, హేమ, శరణ్య తదితరులు పాల్గొన్నారు.



# కులగణన లేకుండా స్థానిక ఎన్నికలను ఒప్పుకోం

### -వగలమారి మాటలతో బీసీలను మభ్యపెడుతున్న సీఎం రేవంత్ రెడ్డి

### -స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను పెంచాల్సిందే..లేకుంటే బీసీల తిరుగుబాటు తప్పదు

### -విలేకరుల సమావేశంలో వేముల మహేందర్ గౌడ్



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కులగణన చేపట్టి 42 శాతం బీసీ రిజర్వేషన్లను పెంచుతామని కామారెడ్డి డిక్లరేషన్ లో మాట ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి..అది నెరవేర్చి స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలని..లేదంటే బీసీల తిరుగుబాటును చవిచూడాల్సి వస్తుందని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ హెచ్చరించారు. ఆదివారం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ బీసీలను ఎన్నికల్లో మభ్యపెట్టి..ఓట్లు గుంజుకుని అధికారంలోకి వచ్చారని, తీరా సచివాలయంలో ఓటరు గణన ఆధారంగా బీసీ రిజర్వేషన్లు నిర్ధారిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఇది పూర్తిగా బీసీలను నయవంచనకు గురి చేయడమేనని..బీసీలకు కావాల్సింది ఓటరు గణన కాదని, ప్రధాన డిమాండ్ కుల గణన అని మహేందర్ గౌడ్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు గడుస్తున్న బీసీలకు ఇచ్చిన హామీలు నెరవేరడం లేదన్నారు. బడ్జెట్ లోను కోతలు విధించారని వేముల మహేందర్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. రైతు రుణమాఫీ విషయంలో రాహుల్ గాంధీ మాటలు శిలాశాసనంగా భావించి ఓట్లు వేశారని, బీసీల విషయంలోనూ ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోతే బీసీ సంఘాలు సత్తా చూపుతాయన్నారు. రాజకీయంగా బీసీలను అణచి వేయడానికి ప్రభుత్వాలు కుట్రలు పన్నుతున్నాయన్నారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీలతో పెట్టుకుని చింతమడకలో సేద తీరుతున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ మోసం చేయాలని చూస్తే సంఘటితంగా తిరుగుబాటు చేస్తామని హెచ్చరించారు. ముఖ్యమంత్రులు, మంత్రులు అగ్రవర్ణాల వారే ఉన్నప్పుడు స్థానిక ఎన్నికల్లో సర్పంచులు, ఎంపీటీసీలు బీసీల వారు కావద్దా అని ఆయన ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లను జనాభా దామాషా ప్రకారం పెంచాలనే ప్రధాన డిమాండ్ తో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో బీసీ కుల సంఘాల నాయకులంతా రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఒక మాట మాట్లాడి ఇప్పుడు కప్పదాటు వైఖరితో రిజర్వేషన్ల ఊసెత్తకుండా ఎన్నికలకు సిద్ధమవుతున్నట్లు ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. ఓటరు గణన చేపట్టి స్థానికంగా ఎన్నికలు నిర్వహించేందుకు ముఖ్యమంత్రి సన్నాహాలు సాగిస్తున్నారని, బీసీలంతా ప్రభుత్వ వైఖరిని తిప్పికొట్టి రిజర్వేషన్లు పెంచే వరకు..కులగణన చేపట్టే వరకు సంఘటితంగా ఉద్యమాలు చేయాలన్నారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీలను నయవంచనకు గురిచేస్తే ఓటు అనే ఆయుధంతో ప్రభుత్వాన్ని గద్దె దించామని..సీఎం రేవంత్ రెడ్డి బీసీ కులాల లెక్కలు తేల్చకుండా అశాస్త్రీయంగా స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే తగిన గుణపాఠం నేర్పుతామన్నారు. బీసీల విషయంలో మాట మార్చి కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. అగ్రకులాల నేతలు ముఖ్యమంత్రులు, మంత్రులుగా చేలామణి అవుతూ..స్థానిక ఎన్నికల్లో సంబంధిత వర్గాల వారికి సర్పంచులు, ఎంపీటీసీ పదవులు కట్టబెట్టేలా కుట్ర పండుతున్నారని మహేందర్ గౌడ్ ఆరోపించారు. చేవెళ్ల బీసీ డిక్లరేషన్ ప్రకారం ఎన్నికల్లో ఇచ్చిన హామీని రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని సూచించారు. సమగ్ర కులగణన చేపట్టి..బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచుతామని రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని సత్వరం నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

# గోడేగారి ప్రవీణ్ కుమార్ గారి ఆకస్మిక మృతి తీరని లోటు

అక్షర విజేత గద్వాల్ టౌన్
కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన జోగులాంబ గద్వాల జిల్లా ఆరెకటిక సంఘం జిల్లా అధ్యక్షుడు అభిలాష్జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రానికి చెందిన గోడేప్రవీణ్ కుమార్ వయసు (35) తండ్రి కృష్ణాజి హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రిలో అనారోగ్య కారణాల వల్ల మా మధ్య నుండి భౌతికంగా దూరం కావడం అందరికీ తీరని లోటుగా భావిస్తున్నాం.ప్రవీణ్ కుమార్ మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ.మంచికి మారుపేరుగా,అందరిలో కలిసిమెలిసి మెలుగుతూ ప్రజల మనసులో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న గొప్ప స్వభావం గల వ్యక్తి ప్రవీణ్ కుమార్ ప్రవీణ్ కుమార్,గతంలో మల్దకల్ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర దేవస్థానం కు భక్తుల కోసం సెడ్డు ఏర్పాటు చేయడం వేంకటేశ్వర స్వామి పట్ల ప్రవీణ్ కుమార్ కు వుండే భక్తికి గొప్ప నిదర్శనంగా చెప్పుకోవచ్చు. అనతి కాలంలోనే మన మధ్య నుండి దూరం కావడం బాధకరంగా భావిస్తూ... మరొకసారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం.

